నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 11 , జూలై 2023 16 పేజీలు

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ పమేలా సత్పతి



2లో...





# సమ్మెలో కార్మికులు..

# అపరిశుభ్రంగా పల్లెలు

### పారిశుధ్య పనులపై తీవ్ర ప్రభావం

ప్రభాతవార్త-నల్లగొండ : పేరుకుపోయిన చెత్త నిల్వలు తొలగించి పల్లెలను పరిశుభ్రం చేయడం గ్రామ పంచాయితీ కార్మికుల ప్రధాన విధి. ప్రతి ఇంటి తలుపుతడుతూ వ్యర్థాలను శివారు చేర్చడంలో వీరి పాత్ర కీలకం. స్వచ్ఛతలో మెరిసే పల్లెల వెనుక వీరి కృషి ఎంతో ఉంది. తెల్లవారుజామున తాగునీటిని సరఫరా చేయడం నుంచి ప్రతి వీధిని వాకిలిగా భావిస్తూ సేవలు చేస్తుంటారు. జీతం చిన్నదైనా గొప్ప మనసుతో గ్రామాలు సేవలు చేస్తుంటారు. కాగా తమ సమస్యలు తీర్చాలంటూ పంచాయితీ కార్మికులు సమ్మెకు దిగారు. పూడికతీసే పారలు మూలకు చేరాయి. ట్రాక్టర్లు కదలడం లేదు. ఫలితంగా పల్లెలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. 2లో...

## రైతు భీమా

## రైతు కుటుంబానికి ధీమా

ప్రారంభమైన నమోదు కార్యక్రమం



మోతె, ప్రభాతవార్త : రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భీమా పథకంలో కొత్త రైతులను చేర్చుకునేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 9లో...



## బిఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోయినా .. నల్లగొండ బరిలో పిల్లి రామరాజుయాదవ్

- బలహీన వర్గాల ప్రతినిధిగా జనంలోకి
- మృతుల కుటుంబాలకు, నూతన దేవాలయాలకు ఆర్థిక సహాయాలు
- కంచర్ల, కోమటిరెడ్డి, రామరాజుల మధ్య త్రిమఖ పోటీ

8లో...

## మధ్యాహ్న భోజన కార్మికుల

# సమ్మె

- బిల్లులు రాక అవస్థలు
- అమలుకు నోచని పెంచిన వేతనాలు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన ప్రధానోపాధ్యాయులు

ప్రభాతవార్త, సూర్యాపేట : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న కార్మికులు సోమవారం సమ్మె బాట పట్టారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని వండలేదు. మూడు రోజుల పాటు సమ్మె చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరించుకునే దిశగా భోజన పథక ఏజెన్సీల మహిళలు ఆందోళనకు దిగారు. పెంచిన వేతనాలు అమలు చేయకపోవడం, నెలవారీగా బిల్లులు చెల్లించకపోవడం, పెరిగిన ధరలకనుగుణంగా బిల్లులు పెంచక పోవడం, పెంచిన మెను బిల్లులు సైతం అమలు చేయకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేపట్టక తప్పలేదు. సందర్భాన్ని బట్టి మరిన్ని రోజులు పొడిగిస్తామని ప్రభుత్వ కళ్లు తెరిపిస్తామని సిఐటియు నాయకులు, భోజన పథక నిర్వాహణ కార్మికులు బల్ల గుద్ది చెబుతున్నారు. పథకాన్ని నిర్వహించలేక అప్పుల పాలవుతున్నామని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కడంతో 2లో...



# సమ్మెలో కార్మికులు.. అపరిశుభ్రంగా పల్లెలు

మొదటి పేజీ తరువాయి

**మల్టీ పర్పస్ సిబ్బందిగా గుర్తించిన ప్రభుత్వం..**

గ్రామాలలో పంచాయితీ కార్మికుల సేవలను గుర్తించిన ప్రభుత్వం మల్టీపర్పస్ సిబ్బందిగా గుర్తించి వీరి రూ.3వేల వేతనాన్ని రూ.8,500లకు పెంచింది. పంచాయితీ ట్రాక్టర్ డ్రైవర్, వాటర్‌మెన్, ఎలక్ట్రీషియన్, పారిశుధ్య పనులు చేస్తున్నారు. పల్లెల్లో వీధులు, రహదారులు శుభ్రపరచడంతోపాటు మురుగు కాలువల్లో పూడికతీత చేపడుతుంటారు. సీజనల్ వ్యాధులు తలెత్తకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేస్తుంటారు. ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరిస్తూ డంపింగ్ యార్డులకు తరలిస్తుంటారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు వెలకట్టలేనివి. నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే వీరి రక్షణకు అవసరమైన సామాగ్రి పంపిణీలో కొంత జాప్యం జరుగుతుంది. జాతీయ స్థాయిలో పల్లెలు ఉత్తమ ర్యాంకులు సాధించడంలో వీరి సేవలు కీలకం. తమ సమస్యలు తీర్చాలంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీ కార్మికులు విధులను బహిష్కరించారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించి వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మెకు దిగారు. నాలుగు రోజులుగా విధులకు హాజరవ్వడం లేదు. సమ్మెలో భాగంగా మండల కేంద్రాల్లో నిరవధిక దీక్షలు చేస్తున్నారు.

**గ్రామ పంచాయితీ కార్మికుల డిమాండ్లు..**

జీవో నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేసి, తమ ఉద్యోగులను క్రమబద్ధీకరించి కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే వారికి రూ.10లక్షల కార్పోరేట్ వైద్యం, రూ.10లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరుతున్నారు. ఏటా అందించే ఏకరూప దుస్తులు, సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలకు డబ్బులను అలవెన్సు రూపంలో



చెల్లించాలనుకుంటున్నారు. విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి రూ.10లక్షల పరిహారం అందించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు లైసెన్సుల జారీతోపాటు ప్రమాదంలో మృతిచెందిన కార్మికుడి అంత్యక్రియలకు తక్షణమే రూ.30వేలు చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సిబ్బందిపై ఉన్నతాధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.

**వీధుల్లో చెత్తాచెదారం..**

సీజనల్ వ్యాధులు ప్రబలే వానాకాలంలో గ్రామపంచాయితీ కార్మికులు సమ్మెబాట పట్టడంతో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. చెత్తను జనాలు వీధుల్లో పడేస్తున్నారు. పల్లెలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. రోడ్ల వెంబడి చెత్తాచెదారం పేరుకుపోయింది. కాలువల్లో అడ్డంకుల కారణంగా మురుగు నిల్వ ఉంటుంది. పారిశుధ్యం పడకేయడంతో అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలే ప్రమాదం లేకపోలేదు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

మొదటి పేజీ తరువాయి

తమ పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని ఆవేదన వ్యక ్తం చేస్తున్నారు. భారతదేశంలో 1995లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. ముందుగా తమిళనాడు రాష్ట్రంలోని పాఠశాలల్లో ఈ పథకాన్ని ప్రారంభించగా ఆ తరువాత వివిధ రాష్ట్రాలకు విస్తరించింది. ఆయా రాష్ట ్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకుగాను సమర్ధవంతంగా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. పలు లోపాలు చోటుచేసుకోవడంతో భోజన పథక నిరా ్వహణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. 6,7,8 తరగతుల మధ్యాహ్న భోజన పథక నిర్వహణ బిల్లులు కేంద్రప్రభుత్వం చెల్లిస్తుంది. సదరచు బిల్లులు నెలవారీగా చెల్లిస్తుండడంతో భోజన పథక నిర్వాహణ ఏజెన్సీలకు ఇబ్బందులు లేవు. 9, 10 తరగతుల భోజన పథక నిర్వాహణ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. నెలవారీగా ఇవ్వకపోవడంతో పథక నిర్వాహణ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు తెచ్చి పథకాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. 2022 డిసెంబర్ నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు మంజూరు చేయకపోవడంతో పథక నిర్వహణ వారికి భారంగా పరిణమించింది. ఒక వైపు నిత్యావసర వస్తువులు, మరో వైపు కూరగాయల ధరలు నింగినంటడంతో వారి బాధలు చెన్పనలవి కాకుండా ఉంది. చెల్లించే బిల్లులు మార్కెట్‌లో వస్తువులకున్న ధరలను పోల్చితే నష్టం తప్ప లాభలు రావడం లేదని కార్మికులు వాపోతున్నారు. గౌరవ వేతనం భోజన పథక నిర్వాహణ ఏజెన్సీలకు నెలకు రూ. 1000 చెల్ల్లిస్తున్నారు. సదరు గౌరవ వేతనం కూడా నెలవారీగా చెల్లించడం లేదు. 2021 మార్చిలో ముఖ్యమంత్రి కెసిఆర్ మద్యాహ్న భోజన పథక కార్మికుల వేతనాలను రూ. 1000 నుండి రూ. 3 వేలకు పెంచుతున్నట్లు ప్రకటిఇంచారు. నేటికీ అమలు జరగడం లేదని అందుకు సంబంధించి జీవో ప్రభుత్వం జారీ చేయలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా వారంలో మూడు రోజులు గ్రుడ్లు, మూడు రోజులు రాగి జావ విద్యార్థులకు అందిస్తున్నారు. గ్రుడ్ల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం ఇచ్చే ధరలతో గ్రుడ్లు కూడా పెట్టలేకపోతునాన్పనమని వారంటున్నారు. నూనె, కందిపప్పు, అల్లం, కారం, తదితన వస్తువుల ధరలు కూడా విపరితంగా పెరిగాయి. కిలో టమాట ధర రూ. 100 దాటింది. పరిస్థితులను గమనిస్తే భోజన పథకాన్ని నిర్వహించలేకపోతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. బిల్లులు పెంచామని చెబుతున్నప్పటికీ అమలు జరగడం లేదు. అ ఏడాది ఫిబ్రవరిలో బిల్లులు పెంచామని ప్రభుత్వం ప్రకటించనప్పటికీ పెరిగిన బిల్లలు మాత్రం తమకు అందడం లేదన్నారు. ఈ విద్యా సంవత్సరం రాగి జావ విద్యార్థులకు అందించాలని ప్రభుత ్వం అదేశాలు జారీ చేయడంలో అమలు చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర ్లక్ష్యం చూపుతున్న నేపధ్యంలోనే సమ్మెకు దిగామంటున్నారు. కార్మికులు సమె ్మ బాట పట్టడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా విదా ్యశాఖ అధికారులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభధుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి మద్యాహ ్న భోజన పథక నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. పాఠశాలల్లో ఉన్న అటెండర్లు ఇతరుల సహకారంతో భోజనాన్ని వండి విద్యార్థులకు అందజేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం వారి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉదృతం చేయనున్నారు. ఈ పథకాన్ని నిరంతరం కొనసాగించనున్నందున తమ సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తారని ఎంతో ఆశతో ఉన్నారు. ప్రభుత్వం ఏ మేరకు నెరవేరుస్తుందో వేచి చూడాలి.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై 12న విద్య సంస్థలు బంద్



–ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్

**మోత్కూరు ప్రభాతవార్త :** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మోత్కూర్ మండలంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ నోటీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్, ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంత్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నటువంటి పాఠ్యపుస్తకాలను పాఠశాల చదువుతున్నటువంటి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందజేయాలని, అదేవిదంగా ఇప్పటివరు పూర్తిస్థాయిలో రెండు జతల యూనిఫామ్స్ కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పెండింగ్లఓ ఉన్న స్కాలర్షిప్ విడుదల చేసి పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫీజు రీయంబర్స్ కూడా విడుదల చేయాలని, ఈనెల 12వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు బందుకు పిలుపునివ్వడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలు సహకరించి పూర్తిస్థాయిలో పాఠశాలలను, కళాశాలలను బంధు నిర్వహించి బంద్‌లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుర్జీత్, చింటూ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

–కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాని కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి 78 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో రెవెన్యూ శాఖ 52, ఎస్‌సి సంక్షేమం 4, జిల్లా గ్రామీణాభివృద్ధి 6, నీటిపారుదల శాఖ 3, ఉపాధి కల్పన 2, వైద్య ఆరోగ్య శాఖ, సర్వే ల్యాండ్ వాఖ, దేవాదాయ శాఖ, చేనేత, మత్స్యశాఖ, పంచాయతీరాజ్, మైన్స్ శాఖ, విద్య, మహిళా శిశు సంక్షేమం, జిల్లా పంచాయతీ అధికారి శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణిలో జిల్ల రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, కలకట్టరేటు పరిపాలన అధికారి నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ వారి సేవలు వినియోగించుకుని ఇప్పుడు విస్మరించడం బాధాకరం

–పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** కరోనా లాంటి విపత్కర సమయాలలో సైతం గ్రామపంచాయతీ కార్మికుల యొక్క సేవలను వినియోగించుకుని ఇప్పుడు వారినే రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం చాలా బాధాకరమని యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంట్ పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సర్పంచ్ జెన్నాయికోడే నగేష్, మండల ఎంపీపీ తండా మంగమ్మ, జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డిలతో కలిసి ఆత్మకూరు(ఎం) మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ సిబ్బంది తక్కువ వేతనమైనప్పటికి ఎప్పటికైనా చేసే పని పర్మినెంట్ అవుతుందని ఆశతో ఎదురుచూస్తూ కరోనా కష్టకాలంలో కూడా ప్రజలందరికి ముందుండి సేవా చేస్తూ ఈ సమాజానికి ఎంతగానో వారి యొక్క సేవలను ఉపయోగించుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు విస్మరిస్తుందని ప్రభుత్వం మెడలు వంచి మీ యొక్క హక్కులను సాధించుకునేంతవరకు ఎవ్వరూ కూడా అధైర్యపడకుండా సమ్మె శిభిరాన్ని విడిచివెళ్ళకుండా ఎన్ని కష్టాలు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గానీ మీ యొక్క హఖ్కులను సాధించుకుని




తీరాల్సిందేనని పిలుపునిచ్చారు. మీ తరుపున నేను రేపు రాష్ట్ర ప్రభుత్వానికి మీ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి జల్ది రాములు, జిల్లా మహిళా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు, సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేశం, వీబీకేల సంఘం మండల అధ్యక్షులు నాగేష్ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు





మాడ్గులపల్లి, జులై 10 ప్రభాతవార్త

మాడ్గులపల్లి మండలంలోని నారాయణపురం, మాచినపల్లి గ్రామాలకు చెందిన నలుగురు గ్రామపంచాయితీ వార్డు మెంబర్లతో సహా 150మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆపార్టీకి రాజీనామా చేసి సోమవారం నాగార్జున సాగర్ ఎంఎల్ఏ నోముల భగత్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరినవారికి ఎంఎల్ఏ గులాబి కండువాకప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ నోముల భగత్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో నాగార్జునసాగర్ నియోజక వర్గంలో ప్రతి ఒక్క ఇంటికి అందుతున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథకాలను, అభివృద్ధికి ఆకర్షితులై మేము సైతం కెసిఆర్ వెంటే నడుస్తామని పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మాచనపల్లి, నారాయణపురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు కొండేటి శ్రీనివాస్, గన్నెపాక మహేష్, అల్లంపెల్లి సైదులు, మామిడి జానయ్య, నాయకులు, కార్యకర్తలు అల్లంపల్లి శేఖర్, అల్లంపల్లి వెంకన్న, దారమళ్ల వెంకన్న, ఎడవెల్లి లక్ష్మణ్, మర్రిపెద్ద లింగ య్య, ఆవుల కోటేష్; తవిటి నాగరాజు, రమేష్, భాస్కర్, మహేందర్, కోటేశ్ ఉన్నారు. ఈకార్యక్రమంలో జడ్‌పివైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ ఛైర్మన్ జవ్వాజి వెంకటేశం, మాడ్గులపల్లి మండల నాయకుడు పగిళ్ల సైదులు, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ బైరెడ్డి పిచ్చిరెడ్డి, యాదగిరిరెడ్డి, కాటేపల్లి వెంకన్నగౌడ్, నారాయణపురం సర్పంచ్ ఆవుల అనిత వెంకన్న, మాజీ సర్పంచ్ డాకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కాటేపల్లి వెంకన్న, నాయకులు మాడ్గుల జాన్‌కుమార్, నాగరాజు యాదవ్, తవిటి సైదులు, తవిటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్


మాడ్గులపల్లి, జులై 10 ప్రభాతవార్త



తమ న్యాయమైన సమస్యలు పరిష్క రించాలని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ వర్కర్లను ప్రభుత్వం సమస్యలు పరిష్క రించకుండా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు హేళన చేయడం బెదిరింపులకు దిగడం హేయమైన చర్యని సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులు సమ్మెను విరమించి విధుల్లోకి చేరాలని ప్రభుత్వం బెదిరింపులకు దిగడం మంచి పద్ధతి కాదన్నారు. సమ్మె చేస్తున్న జిపి ఉద్యోగ కార్మికులను చర్చలకు పిలవాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని ప్రభుత్వం అమలు చేయగలిగినటువంటి హామీలను మాత్రమే అడుగుతున్నారని తెలిపారు. గత 40రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వానికి సమె మ్మనోటీసు ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జెఎసి ఆధ్వర్యంలో శాంతియుతంగా సమస్యల పరిష్కారం కోసమే సమ్మె చేస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయితీ వర్కర్ల సమస్య పరిష్కారం క ఓసం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఖమ్మంపాటి పరశురాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రెమిడాల బిక్షం, గీతకార్మిక సంఘం మండల కార్యదర్శి అయితగాని విష్ణు, గ్రామపంచాయితీ కార్మికులు మండల అధ్యక్షుడు దర్శనం సైదులు, కృష్ణ, నాగరాజు, రాజశేఖర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాములునాయక్ విగ్రహాన్ని అవిష్కరించిన జానారెడ్డి

తిరుమలగిరి సాగర్, జులై 10, ప్రభాతవార్త:



మండలంలోని గట్టుమీదతండా సర్పంచ్ సపావత్ రాములునాయక్ గత సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అయన విగ్రహాన్ని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సోమవారం అవిష్కరించారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ రాములునాయక్ మృతి పార్టీకి తీరని లోటని అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, త్రిపురారం ఎంపీపీ అనుముల శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, లాలునాయక్, నాగరాజు, మునినాయక్, అంజి, నారాయణరెడ్డి, బాలునాయక్, యాదిరిరెడ్డి, ముని, నాగేందర్‌నాయక్, సాయి, శివ, మంగ్లానాయక్, అనిల్ చౌహాన్, సాయి, లక్ష్మణ్, శ్రీను, రంగారెడ్డి, భద్రినాయక్ తదితరులు ఉన్నారు.

## జానారెడ్డి అధ్వర్యంలో సాగర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తిరుమలగిరి సాగర్, జులై 10, ప్రభాతవార్త:

మండలంలోని డొక్కలబావితండాలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా గట్టు మీదితండా, నేతాపురంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్య క్రమంలో మాజీ జిల్లా వైస్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, ఉపా ధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల అధ్యక్షులు అనుముల అంజి, నారాయణరెడ్డి, బాలునాయక్, యాదగిరిరెడ్డి, ముని, నాగేందర్‌నాయక్, సాయి, అనిల్, లక్ష్మణ్, శ్రీను, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.



# నేరాలు-దారుణాలు

## పల్లె దవాఖానా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, జూలై 10 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ప్రజలు పల్లె దవాఖాన సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర వ్వహణ గ్రామ స్థాయిలో పల్లె దవాఖాన వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే జిల్లాలో 122 మంది గ్రామాల్లో పనిచేస్తున్నట్లు పేరొ క్కన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లక్ష్మప్రసన్న, హరినాథ్, మహేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

చిట్యాల, జూలై 10 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీ ఆరవ వార్డుకు చెందిన పెద్ది బాలరాజు ఇటీవల మృతి చెందారు. సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బాల రాజు చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ లింగస్వామి, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ మెండే సైదులు, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు గుండెబోయిన సైదులు, సిలివేరి శేఖర తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు కార్పోరేట్ వసతులు

### జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ

మాడ్గులపల్లి, జులై 10 ప్రభాతవార్త

దాతల సహాయ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి వసతులు కల్పించడం అభినందనీయమని జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ అలీ అన్నారు. సోమవారం మండలంలోని అగా మోత్కూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల కుసిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో 110మంది విద్యార్థులకు 35వేల రూపాయలు విలువగల బూట్లు, సాక్సులు అందించగా మండల విద్యాధికారి బాలాజీనాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముందుకు రావడం అభినందనీయమని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణఖు ఉపాధ్యాయులు ముందుకు రావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రెండు జతల యూనిఫాం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన పౌష్టిక మధ్యాహ్న భోజనంతోపాటు కార్పోరేట్ స్థాయి వసతులతో మన ఊరు మన బడి కింద ఆధునీకరించి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల నోడల్ అధికారి భూక్య లక్ష్మణ్ నాయక్, గ్రామపంచాయితీ సర్పంచ్ ఆగా అబ్జాల్ ప్రధానో పాధ్యా యులు కుపి రెడ్డి వెంకట రెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ మాధవి శ్రీని వాస్ , మాజీ సర్పంచ్ ఆగా మహబూబ్ అలీ, వెంకటయ్య, రాజేశ్వర్ రెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు.


## ప్రతిక ప్రకటన

మహారాజశ్రీ పిన్సిపాల్ జిల్లా మరియు సెషన్స్ బడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో

O.s No. 28of 2019

Between:

గంటా సోమి రెడ్డి మరియు ఇతరులు ..వాదులు

మరియు

నెమరుగొమ్ముల శాతవాహన రావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

To

1.కొడకండ్ల సోమిరెడ్డి, తండ్రి నర్సింహా రెడ్డి, వయస్సుకు సంవత్సరములు.వృత్తి:టీచర్, ఇంటి నెంబరు:7-95/5, తిరుమలగిరి గ్రామం మరియు మండలంసూర్యాపేట జిల్లా, 2. ఏడుదుడ్ల మధుసూదన్ రెడ్డి, తండ్రి సోమి రెడ్డి, వయస్సు 35 సంవత్సరములు.వృత్తి వ్యవసాయం, ఇంటి నెంబరు:197/8,తిరుమలగిరి గ్రామం మరియు మండలంసూర్యాపేట జిల్లా,3. పనాస నాగేశ్వర్ రావు, తండ్రి వెంకటయ్య, వయస్సు 45 సంవత్సరములు, వృత్తివ్యవసాయం, తిరుమలగిరి గ్రామం మరియు మండలం సూర్యాపేట జిల్లా.

పై దావాను పై వాదులు మీపై మరియు ఇతర ప్రతివాదులపై పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు.మీకు పలుమార్లు సమన్లు పంపినా అవి అందక తిరిగి వచ్చుచున్నవి కావున మీ హాజరు కొరకు పైకేసు తేది 21.07.2023 కు వాయిదా పడినది. కావున ఆ తేదీన ఉదయం. 10.30 గంటలకు మీరుస్వయంగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములుతెలియజేసుకోగలరు. లేని యెడల పై కేసు మీ పరోక్షంలో గౌరవ కోర్టు వారు తీర్పు చేయగలరు.

(గౌరవ కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
వి.వేంకటేశ్వర రావు, పి.రాధాకృష్ణ,
వాదుల తరపు న్యాయవాదులు,
సూర్యాపేటసెల్: 9848202964

# జిల్లాకు పాకిన పేపర్ లీకేజి

*నడిగూడెం, జూలై 10 ప్రభాతవార్త*

టిఎస్‌పిఎస్‌జి పేపర్ లీకేజి వ్యవహారం జిల్లాకు పాకింది. నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన ఎం. నాగరాజు అరెస్టుతో మరికొన్ని అంశాలు సిట్ అధికారుల విచారణలో బయట పడుతున్నాయి. నాగరాజు ఏఈ పరీక్ష రాసి 16వ ర్యాంకు సాధించాడు. ప్రశ్నాపత్రాన్ని కొనుగోలు చేసుకుని పరీక్ష రాసి 16వ ర్యాంకు సాధించినట్లు సిట్ అధికారుల విచారణలో వెల ్లడి కావడంతో రామాపురంలో నాగరాజును సిట్ అధికారలు అదుపులోకి తీసుకునా ్నరు. అనంతరం విచారణ జరిపి విషయాలను రాబటా ్టరు. ఈ నెల 8 రాత్రి సిట్ అధికారులు మొబైల్ లొకేషన్ ఆధారంగా నాగరాజును పట్టుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం హైద్రాబాద్ తరలించారు. రమేష్ అనే వ్యక్తి నుండి నాగరాజు రూ. 30 లక్షలకు ప్రశ్నాపత్రాన్ని కొనుగోలు చేసుకున్నట్లు తేలడంతో నాగరాజును అరెస్టు చేశారు. ఈ విషయం మండలంలో చర్చనీయాంశమైంది. పేపర్ లీకేజి వ్యవహారంలో నడిగూడెం మండలం పేరు ప్రచారంలోకి రావడంతో మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. నాగరాజు అరెస్టుతో ఈ పేపర్ల లీకేజిలో ఇంకా ఎవరు ఉన్నారనేది సిట్ అధికారుల విఛారణలో తేలే అవకాశాలు కనిపిస్తున్నాయి.




# గ్రామీణ సంస్కృతిని కాపాడుకోవాలి - ఎమ్మెల్యే శానంపూడి





## - బోనాలతో స్వాగతం పలికిన గ్రామస్తులు

*గరిడేపల్లి, జూలై 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని కీతవారి గూడెంలో సోమవారం నిర్వహించిన గంగమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతు గంగమ్మ తల్లి ఆశిస్సులతో పేదలం దరు సుభిక్షంగా ఉండాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలోనే ప్రాంతాలు, వర్గాల వారిగా జరిగే జాతరలకు అధిక ప్రాధాన్యత లభించిందన్నారు. మతాలకు అతీతంగా ప్రభుత్వమే ప్రజల ఆకాంక్ష మేరకు దైవ కార్యక్రమాలు చేపట్టటం ఒక్క తెలంగాణ రాష్టంలోనే తప్ప మరెక్కడలేదన్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మక చింతన కలిగ్గి వుండాలని కోరారు. అనంతరం గ్రామంలో 8లక్షల సిడిపి నిధులతో చేప డుతున్న సిసిరోడ్డు పనుల కు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు కీతజ్యోతి రామారావు, మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సేవే పరమావధిగా వాసవి యూత్ క్లబ్

*కోదాడ రూరల్, జూలై 10 ప్రభాతవార్త*



వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ్ల క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్య నారాయణ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఆదేశానుసారం డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఉచితంగా ఎరువుల పంపిణీ, దేశ రక్షణ చేసుక తన్నప జవాన్లకు సన్మానం, బీద కుటుంబాలకు నిత్యావసరాలు, పేద మహిళలకు చీరెలు పంపిణీ, రెండు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుండా రమేష్‌బాబు, వంగవీటి వెంకట గురుమూర్తి, జగిని ప్రసాద్, బెలిదె భరత్, ఉప్పల నవీన్, యాదా కిరణ్, బండారు శ్రీనివాసరావు, భరత చంద్ర, సతీష్‌కుమార్, హైమావతి, యాదా రాణి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్, జూలై 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తొగర్రాయి పల్లె దవాఖానా శంఖుస్థాపన కార్య క్రమాన్ని గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీ ్మనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 122 పల్లె దవా ఖానాల నిరా ్మణానికి ఏర్పాట్లు, గ్రామాల్లో పల్లె దవాఖానాల వైద్యుల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 134 వైద్య పరీక్షలు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తమ చరవాణికే రిపోర్టులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మతేజ, సూపర్‌వైజర్ సిద్దమ్మ, అనిరుధ్, ప్రమీల, అవినాష్, ఏడుకొండలు, నాగరాజు, యలమర్తి రాము, కలకొండ భిక్షం, అమం బోయిన వీరబాబు, ఆశా కార్యకర్తలు సైదమ్మ, నాగలక్ష్మి, నాగమణి, రోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి అనుబంధ సంస్థలపై పోలీసులకు పిర్యాదు

*గరిడేపల్లి, జూలై 10 ప్రభాతవార్త*



సోషల్ మీడియాలో వైసిపి అనుబంధ సంస్థలు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయటం సరైందికాదని మండల జనసేన పార్టీ హుజుర్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరికొప్పుల నాగేశ్వర రావు అన్నారు. రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జీ పిలుపు మేరకు పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వారిపై గరిడేప ల్లి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం పిర్యాదు చేశారు. సోషల్ మీడియాను వేదిక చేసుకుని యిష్టం వచ్చినట్లు విమర్శలు చేసే ్త సహించేదిలేదని వారు తెలిపారు. ఎవరైనా రాజకీయ విమర్శలు చేసుకోవాలే తప్ప వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం దిగజారుడు రాజ కీయాలకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మండల జనసేన నాయకులు అందె శ్రీను, కీసరి నరేష్, సోమోజు నర్సింహచారి, జంపాల సతీష్, ఉల్లెందుల వీరబాబు, మామిడి కరుణాకర్, సిదు, అంజి పాల్గొన్నారు.

# గణేష్‌ను పరామర్శించిన రమేశ్ గౌడ్

*నార్కట్‌పల్లి, జూలై 10 ప్రభాతవార్త*

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సార గణేష్ ఇటీవలి చెర్వుగట్టు ఆర్చివద్ద ప్రమాదవశాత్తు గాయపడి కాలుకు ఫ్యాక్చర్ కాగా హైద్రాబాదులోని నిమ్స్‌లో చికిత్స పూర్తి చేసుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకుని యువనేత రమేశ్ గౌడ్ ఆయనను వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన చిక్కుల లింగస్వామి, బోయపల్లి మహేశ్, యువనాయకులు వాడపల్లి నవీన్, చిక్కుల మహేశ్, దినేష్, మాదగోని శివ, కొశిక లోకేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

*నార్కట్‌పల్లి, జులై 10 ప్రభాతవార్త*



ఇటీవలి పాముకాటువలన మృతి చెందిన మండలంలోని బాకిగూడెం గ్రామానికి చెందిన వంగాల సందీప్ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తాను అందుబాటులో లేకపోవడంతో తమ కార్యకర్తలతో వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐతరాజు వెంకన్న, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల వినతి


*నడిగూడెం, జూలై 10 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 5వ రోజుకు చేరింది. ప్రదర్శనగా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఎంపిపి యాతా కుల జో ్యతి, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు ఎంపీడీవో ఎర్రయ్యలకు వినతి పత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గ్రామపంచాయితీ కార్మికులు నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొ ్గనా ్నరు.

# కెఆర్‌ఆర్‌లో జాబ్‌మేళా

*కోదాడ టౌన్, జూలై 10 ప్రభాతవార్త*



స్థానిక కెఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ జాబ్‌మేళాను కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ కంపెనీ ప్రతినిధులు మోహన్ రావు, వెంకటరెడ్డి నిర్వ హించారు. ఈ జాబ్‌మేళాకు సుమారుగా 50 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి, శ్రావణి, ఇతర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తరకొరియాలో ఆహార కొరత..

## మరోవైపు రూ.5 లక్షల మద్యంతో కిమ్ విందు!

**ప్యాంగాంగ్, జులై 10:** ఉత్తరకొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నా, ఈ దేశ నియంత కిమ్ జోంగ్ ఉన్ విలాసాలు ఏ మాత్రం తగ్గడంలేదు. ఉత్తరకొరియా నియంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్లు యుకే రక్షణ రంగ నిపుణులు వెల్లడించారు. అతడు అత్యధిక రూ 7వేల డాలర్ల విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని తాగుతాడని పేర్కొన్నారు. అతడికి అవసరమైన విలాసవంతమైన మద్యం బ్రాండ్ల దిగుమతికే యేటా 30మిలియన్ డాలర్లు వెచ్చిస్తారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కొన్నేళ్ల క్రితం చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ బహిర్గతం చేసినట్లు వెల్లడించారు. ఇక కిమ్‌కు ఇష్టమైన బ్రెజిలియన్ కాఫీ కోసం యేటా 9.6లక్షల డాలర్లను యేటా వెచ్చిస్తున్నారు. అతడు తాగే సిగరెట్లు ప్రత్యేకమైన బంగారపు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. ఇంతేకాకుండా కిమ్ మద్యంతోపాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారు చేసే పర్మాహామ్, స్విస్ చీజ్‌ను ఉత్తరకొరియా దిగుమతి



చేసుకొంటోంది. ఈ విషయాన్ని ఒకప్పటి కిమ్ వంటవాడు వెల్లడించాడు. గతంలో కూడా కిమ్, అతడి తండ్రి కలిసి కొబె స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో ఆహారం తీసుకొనేవాడని అతడి వద్ద పనిచేసిన వారు వెల్లడించారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ఇటలీ నుంచి ప్రత్యేకంగా ఓ చెఫ్‌ను రప్పించారు. 2014లో కిమ్ లైంగిక సామర్థ్యం పెంచేందుకు ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని తెలిసింది. గతంలో కిమ్ 136 కిలోల బరువు దాటిపోయిన విషయం విదితమే. అప్పట్లో దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థ పరిశోధనల్లో కిమ్ ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై సమర్పించిన నివేదికలో వెల్లడించింది. అమెరికా నుంచి మార్ల్‌బోరో సిగరెట్లు, నిద్రలేమికి చికిత్స చేసే జల్పిడెమ్ వంటి వాటిని దిగుమతి చేసుకొనేవాడు. కరోనా అనంతరం ఉత్తరకొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొన్నట్లు అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్న విషయం విదితమే. పొరుగు దేశమైన చైనా నుంచి ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతోపాటు ధాన్యాల దిగుమతి కూడా నిలిపేసింది. దీంతో 2.6 కోట్ల జనాభా ఉన్న ఉత్తర కొరియాలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలయింది.

# ప్రియురాలికి రూ.900 కోట్ల ఆస్తి రాసిచ్చిన ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోని

**రోమ్, జులై 10:** ఇటలీని సుదీర్ఘకాలం పాలించి తిరుగులేని నేతగా గుర్తింపు పొందిన మాజీ ప్రధానమంత్రి సిల్వియో బెర్లుస్కోని ఇటీవల కన్నుమూశారు. అయితే వేల కోట్లకు అధిపతి అయిన సిల్వియో ఆస్తి పంపకాలకు సంబంధించి వీలునామాను ఇటీవల మీడియా సమక్షంలో వారసులకు చదివి వినిపించారు. ఇందులో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. సిల్వియో తన 33 యేళ్ల ప్రేయసి కోసం ఏకంగా రూ.900 కోట్లను రాసిచ్చారు. 33 యేల్ల మార్టా ఫాసినా అనే మహిళతో సిల్వియో బొర్లుస్కోని (86) ప్రేమాయణం నడిపారు. 2020 మార్చిలో వీరి బంధం మొదలైంది. ఇద్దరి మద్య వయసులో దాదాపు 53 యేళ్ల వ్యత్యాసం ఉంది. ఫాసినాను సిల్వియో చట్ట ప్రకారం వివాహం చేసుకోనప్పటికీ, ఆమెను భార్యగా చెప్పేవారు. అందుకే తన వీలునామాలో ఆమె కోంస 100 మిలియన్ యూరోల అంటే దాదాపు రూ.905 కోట్లు ఆస్తిని రాసిచ్చారు.ఫాసినా కూడా రాజకీయ నాయకురాలే. ఇటలీ పార్లమెంట్ దిగువ ఛాంబర్‌లో 2018 నుంచి సభ్యురాలిగా కొనసాగుతున్నారు.



సిల్వియో స్థాపించిన ఫోర్జా ఇటాలియా పార్టీలోనూ ఆమె సభ్యురాలిగా ఉన్నారు. మీడియా టైకూన్‌గా, వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా పేరొందిన సిల్వియో సామ్రాజ్యం విలువ దాదాపు 6 బిలియన్ యూరోలకు పైనే. అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.54వేల కోట్లకుపైమాటే. చట్టపరంగా ఈయనకు ఇద్దర్ని వివాహం చేసుకోగా, మరో ఇద్దరితో డేటింగ్ చేశారు. సిల్వియోకు మొత్తం ఐదురుగు సంతానం. ప్రస్తుతం ఆయన వ్యాపార సామ్రాజ్యాన్ని తన పెద్ద కుమార్తె మారినా, పెద్ద కుమారుడు పీర్ సిల్వియో చూసుకుంటున్నారు. వ్యాపారంలో ఎగ్జిక్యూటివ్ పదవుల్లో ఉన్న వీరికి, ఫిన్‌ఇన్వెస్ట్ ఫ్యామిలీ హోల్డింగ్‌లో 53శాతం వాటాలున్నాయి. సిల్వియో వీలునామాను ఇటీవల తన ఐదుగురు పిల్లలు, ఇతర సాక్ష్యుల సమక్షంలో చదవి వినిపించారు. ఆస్తుల్లో చాలా వరకు పిల్లలకే పంచిన మాజీ ప్రధాని, 100 మిలియన్ యూరోలను తన సోదరుడు పాలోకు రాసిచ్చారు. తన ఫోర్జా ఇటాలియా పార్టీ తరపున మాజీ సెనెటర్‌గా వ్యవహరించిన తన ఆప్తుడు మార్సెలో డెల్యుట్రీకి మరో 30 యూరోలు రాసిచ్చారు. కొన్నేళ్లుగా లుకేమియాతో బాధపడుతున్న 86యేళ్ల సిల్వియో జూన్ 12న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇటలీకి మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా గుర్తింపు పొందారు. స్థానికంగా తిరుగులేని మీడియా అధినేతగా ఎదిగిన ఆయన, ప్రస్తుతం దేశంలో మూడోసంపన్న వ్యక్తిగా ఉన్నారు. ఆయన జీవితం అనేక వివాదాస్పద అంశాలతో ముడిపడి ఉంది. విలాసాలతో పాటు అనేక లైంగిక ఆరోపణలు, అవినీతి కేసులు ఎదుర్కొన్నారు.

# అసెంబ్లీకి కత్తితో వచ్చిన మహిళ..

## కర్ణాటకలో కలకలం



**బెంగళూరు, జులై 10:** కర్ణాటక అసెంబ్లీలో ఇటీవల ఓ సామాన్య వ్యక్తి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న ఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకుంది. విధాన సౌధలోని ఓ మహిళ కత్తితో ప్రవేశించేందుకు ప్రయత్నించింది. భద్రతా సిబ్బంది ఆమెను గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విధాన సౌధ వద్ద ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు.ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం ఓ మహిళను తనిఖీ చేస్తుండగా, ఆమె వద్ద కత్తి లభించడం కలకలం రేపింది. తూర్పు ద్వారం గుండా ఆ మహిళ లోపలికి వస్తుండగా, అక్కడున్న సిబ్బంది ఆమెను తనిఖీ చేశారు. ఆమె బ్యాగ్‌ను స్కానింగ్ మెషిన్‌లోకి పంపగా అందులో ప్రమాదకర వస్తువులు ఉన్నట్లు సిగ్నల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే బ్యాగ్‌ను తనిఖీ చేయగా, కత్తి బయటపడింది. దీంతో పోలీసులు ఆ కత్తిని స్వాధీనం చేసుకుని సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. అయితే ఆమె ఎవరనే వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా ఆమె అసెంబ్లీ ప్రాంగణంలోనే ఉన్న ఓ విభాగంలో పని చేసే సిబ్బంది అని పేర్కొన్నాయి. ఘటన నేపథ్యంలో విధానసౌధ స్పీకర్ అసెంబ్లీ పరిసరాలను పరిశీలిస్తున్నారు. గతవారం బడ్జెట్ సమావేశాల సమయంలో ఓ వ్యక్తి దర్జాగా సభలో ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న విషయం విదితమే. జెడిఎస్‌కు చెందిన ఎమ్మెల్యే కరియమ్మ కూర్చోవాల్సిన స్థానంలో గుర్తుతెలియని వ్యక్తి కూర్చున్నట్లు అదే పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడంతో మార్షల్స్ అతడిని బయటకు తీసుకెళ్లారు. సదరు వ్యక్తిని 70యేళ్ల తిప్పే రుద్రప్పగా గుర్తించారు. విజిటర్స్ పాస్ సంపాదించిన రుద్రప్ప, తాను ఎమ్మెల్యేనని చెప్పి లోపలకు ప్రవేశించాడని పోలీసులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన ఎమ్యెల్యే అనుకుని మార్షల్స్ కూడా అడ్డుచెప్పకపోవడంతో సభలోకి సులువుగా ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్నాడని వివరించారు. రుద్రప్పపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# చైనాలో పిల్లలస్కూల్‌లో కత్తిపోట్లు..ఆరుగురు మృతి

**చైనా, జులై 10:** చైనాలోని ఆగ్నేయ గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులు మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఈ దాడికి పాల్పడిన 25యేళ్ల వ్యక్తిని అరెస్టు చేశారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ టీచర్, ఇద్దరు పేరెంట్స్ ఉన్నట్లు స్థానిక ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడి సోమవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 7.40 సమయంలో చోటు చేసుకొంది. దాడి జరిగిన 20 నిమిషాల్లోనే




నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడి అని పోలీసులు వెల్లడించారు. చైనాలో ఇటువంటి దాడులు చాలా తక్కువగా చోటు చేసుకొంటాయి. కానీ ఇటీవల కాలంలో కత్తిపోటు ఘటనలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. వీటిల్లో పాఠశాలల వద్ద జరిగే దాడులు కూడా అధికంగానే ఉంటున్నాయి. గతేడాది ఆగస్టులో కూడా జియాగ్సీ ప్రావిన్స్‌లోని ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. దీనిలో ముగ్గురు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఇక ఏప్రిల్ 2021లో గువాగ్సీ ఝువాంగ్ అటానమస్ ప్రాంతంలో చోటు చేసుకున్న కత్తిపోట్ల ఘటనలో ఇద్దరు చనిపోగా, 16 మంది గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి దాడుల సమయంలో విద్యార్థులు ఎలా తప్పించుకోవాలనే అంశంపై పాఠశాలల్లో శిక్షణ ఇవ్వడం కూడా మొదలుపెట్టారు. చైనా ప్రభుత్వం 2010 నుంచే పాఠశాలల వద్ద భద్రతను పెంచినా ఇటువంటి ఘటనలు చోటు చేసుకొంటున్నాయి. విద్యార్థులు, టీచ్ల భద్రతను పెంచాలని అదే యేడాది పబ్లిక్ సెక్యూరిటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది.

# ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, జులై10:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర తెచ్చిన ఆర్డినెన్స్‌ను కేజ్రీవాల్ సర్కార్ సుప్రీంకోర్టులో సవాల్ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా రాజకీయంగా తీవ్ర పోరాటం చేసిన ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చివరకు సుప్రీంకోర్టు తలుపుతట్టారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. దీనిపై వైఖరి ఏంటో తెలపాలని అందులో ప్రశ్నించింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంఈ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. ఢిల్లీలో ప్రభుత్వ అధికారులు బదలీలు, నియామకాల విషయంలో తమ అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాగేసుకుందని, ఢిల్లీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఎన్నికైన ప్రభుత్వం నుంచి విచక్షణ అధికారాల విషయంలో కేజ్రీవాల్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం సాగుతోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని ప్రభుత్వ అధికారుల మీద అధికారాల నియంత్రణ విషయంలో కేంద్ర ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ



చేపట్టిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో తమ వైఖరిని తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేశారు. దీనితోపాటు ఈ పిటిషన్‌ను సవరించి లెఫ్టినెంట్ గవర్నర్‌ను ప్రతివాదిగా చేర్చాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. ఈ ఢిల్లీ ఆర్డినెన్స్ అంశంలో తదుపరి విచారణను సుప్రీంకోర్టు జులై 17కు వాయిదా వేసింది. ఢిల్లీలోని ప్రభుత్వ అధికారులు, ఐఎఎస్‌ల ట్రాన్స్‌ఫర్లు, నియామకాలపై స్థానికంగా ఎన్నికైన ఆమ్ ఆద్మీపార్టీకే అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు గతంలో ఢిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా మే19వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. దీని ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కమిటీని నియమించింది. ఈ కమిటీలో తుదినిర్ణయం లెఫ్టినెంట్ గవర్నర్‌కు లోబడే ఉంటుందని ఆర్డినెన్ తెచ్చింది. అయితే అప్పటి నుంచి ఆ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్న కేజ్రీవాల్ సర్కార్ భారీ ఉద్యమం చేపట్టింది.

# ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్న కాంగ్రెస్

## గోద్రా ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**గోద్రా, జులై 10:** 'మొహబ్బత్ కి దుకాణ్' నినాదంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దానికి భిన్నంగా ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్నాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ ఆ పార్టీ ఇతర నాయకులు ద్వేషం చిమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పంచమహల్ జిల్లాలోని గోద్రా పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష పార్టీలపై దుమ్మెత్తిపోశారు. ఆయా పార్టీలన్నీ కుటుంబ పార్టీలయ్యాయని, అంతేతప్ప ప్రజల బాగోగులు, సంక్షేమం వాటికి పట్టవని జెపి నడ్డా అన్నారు. ప్రపంచ వేదికపై ప్రధాని మోడీ ప్రశంసలు అందుకుంటే కాంగ్రెస్ పరివారం దాన్ని జీర్ణించుకోలేకపోయింది. పైగా



దేశ ప్రధానిని వ్యతిరేకిస్తుండడంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు దేశాన్ని కూడా వ్యతిరేకించడం మొదలుపెట్టారని ఆయన అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన బ్రిటన్ పర్యటనలో చెప్పుకొచ్చారు. అయితే ఆయన ఒక విషయం మరిచిపోయినట్టున్నారు. 1975లో దేశంలో అత్యయిక పరిస్థితి అమలుచేసింది స్వయానా నాన్నమ్మ అని (అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ), ఆ కాలంలో దాదాపు లక్షా 50మందిని జైలుకు పంపిన విషయం మరిచిపోయిన రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యం గురించి చిలుక పలుకులు పలుకుతున్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తీవ్రంగా విమర్శించారు. అంతే కాకుండా కాంగ్రెస్ నాయకులు నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీని రకరకాలుగా చులకనచేస్తూ అపకీర్తిపాలు చేస్తున్నారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరులకు ప్రధాని సేవలందిస్తుంటూ కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. ఈర్ష్య పడుతున్నారు. ఒకవైపు మోడీపై ద్వేషం వెల్లగక్కుతూనే మరోవైపు మొహబ్బత్ కీ దుకాణ్ అంటూ ప్రేమానురాగాలు ఎలా కురిపిస్తారో తనకు ఆశ్చర్యం కలుగుతుందని జెపి నడ్డా అన్నారు. ఓవైపు ప్రధాని దేశానికి సేవ చేయడంలో తలమునకలవుతుంటే.. విపక్ష పార్టీలన్నీ తమ తమ కుటుంబాలను కాపాడుకోవడంతో ఎంతో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. రకరకాల పార్టీలన్నీ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, బిఆర్ఎస్, ఎన్‌సిపి, నేషనల్ కాన ఫరెన్స్, పిడిపి, చౌతాలా, బాదల్ పార్టీలన్నీ వారి స్వార్థం చూసుకుంటున్నాయే తప్ప ప్రజల గురించి పట్టించుకోవడం లేదని, ఆయా పార్టీలకు విరుద్ధంగా మోడీ దేశం కోసం అహరహారం శ్రమిస్తున్నారని జెపి నడ్డా అన్నారు.



# ఎఐ సరికొత్త ప్రయోగం

## వార్తలు చదువుతున్న కృత్రిమ యాంకర్!

**భువనేశ్వర్, జులై10:** కృత్రిమ మేధస్సు రోజు రోజుకూ చాలా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా ఒడిశాలో ఈ టెక్నాలజీని ఉపయోగించి వార్తలు చదివించే కృత్రిమ యాంకర్‌ను తయారుచేశారు. ఒడిశాలోని ఓటివి అనే వార్తా ఛానెల్ లిసా అనే కృత్రిమ మహిళా యాంకర్‌ను సిద్ధం చేశారు. ఈ మేరకు లిసా ఆవిష్కరణ కార్యక్రమం భువనేశ్వర్‌లో జరిగింది. టివి జర్నలిజంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎఐ న్యూస్ యాంకర్‌ను పరిచయం చేశామని ఎండి జిగి మంగత్ పండా తెలిపారు. రాష్ట్రంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ యాంకర్ చాలా రకాల భాషలు మాట్లాడగలదని, ప్రస్తుతం ఇంగ్లీష్, ఒడియాలో వార్తలు చదువుతోందని వార్తా సంస్థ ఎండి లితిషా మంగత్ పండా తెలిపారు. ఒడియాలో లిసాకు శిక్షణ ఇవ్వడం చాలా కష్టమైన పని. అయినప్పటికీ మేం సాధించాం. మనుషులు మాట్లాడేంత స్పష్టంగా ఉచ్ఛారణ లేకపోయినా గూగుల్ అసిస్టెంట్ కంటే మెరుగ్గానే ఉంటుంది. త్వరలోనే ఇతరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా తయారుచేస్తాం అని ఆమె పేర్కొన్నారు. ఓటివి భువనేశ్వర్‌కు చెందిన వార్తా సంస్థ. ఇది 1997లో భువనేశ్వర్, కటక్ ప్రారంభమైంది. ఆ తర్వాత నెమ్మదిగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలకు విస్తరించింది. దీనిని జిగి మంగత్ పండా ప్రారంభించారు. ఓటివి రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ ఎలక్ట్రానిక్ మీడియా. ఇది 2006లో కేబుల్ నుంచి శాటిలైట్ ఛానెల్‌గా మారింది.

# మరోసారి భగ్గుమన్న అమెరికా-చైనా విభేదాలు



**న్యూఢిల్లీ, జులై 10:** అమెరికా-చైనా మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ సారి వీరి గొడవకు ఢిల్లీ కేంద్రంగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గంలో మానవహక్కుల విభాగం ఉన్నతాధికారి ఉజ్రా జియో, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాతో భేటీ అయ్యారు. వీరి భేటీకి ఢిల్లీ వేదికైంది. దీంతో అమెరికా తీరుపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. టిబెట్ సంబంధిత అంశాల పేరిట అమెరికా తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలని చైనా హెచ్చరించింది. ఈ మేరకు భారత్‌లోని చైనా దౌత్యకార్యాలయ ప్రతినిధి వాంగ్ షియావ్‌జియాన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు.శ్రీ షిజాంగ్ టిబెట్ చైనీస్ పేరు) మా దేశంలో అంతర్భాగమన్న దాని నిబద్ధతకు కట్టుబడి ఉండేందుకు అమెరికా గట్టి చర్యలు తీసుకోవాలి. షిజాంగ్ పేరిట చైనా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలి. దలలామా బృందం చేపట్టే చైనా వ్యతిరేక కార్యకలాపాలకు ఎటువంటి మద్దతు ఇవ్వకూడదు' అని పేర్కొన్నారు. షిజాంగ్ వ్యవహారాలు పూర్తిగా చైనా అంతర్గతమైనవి. వీటిల్లో బాహ్యశక్తుల జోక్యానికి ఎటువంటి అర్హత లేదు. టిబెట్ స్వాతంత్ర్యం కోరుకొనే శక్తులు, విదేశీ దౌత్యవేత్తల మధ్య ఎటువంటి సంబంధాలనైనా చైనా బలంగా వ్యతిరేకిస్తుంది' అని చైనా ప్రతినిధి తేల్చిచెప్పారు. అంతే కాకుండా అమెరికా ఉన్నతాధికారని ఉజ్రా జియాకు అక్కడి ప్రభుత్వం టిబెట్ వ్యవహారాల సమన్వయకర్త హోదా ఇవ్వడంకూడా పూర్తిగా నేరపూరితమని పేర్కొన్నారు.చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి, టిబెట్‌లో అభివృద్ధి, స్థిరత్వాన్ని తక్కువచేసి చూపడానికి తీసుకొన్న చర్యగా అభివర్ణించారు. టిబెట్ ప్రవాస ప్రభుత్వాన్ని పూర్తిగా వేర్పాటువాద రాజకీయ సంఘంగా చైనా ప్రతినిధి పేర్కొన్నారు.అదిచైనా చట్టాలకు వ్యతిరేకమన్నారు. దానికి ప్రపంచంలో ఏ దేశం గుర్తింపు లభించలేదని తెలిపారు.అమెరికా మానవహక్కుల విభాగం ఉన్నతధికారి ఉజ్రా జియా తన భారత పర్యటనలో భాగంగా న్యూఢిల్లీలోని దలైలామాతో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ప్రవాస టిబెట్ ప్రభుత్వం కోసం పనిచేసే సెంట్రల్ టిబెటియన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ఉజ్రా జియో జులై 8 నుంచి 14వతేదీవరకు భారత్, బంగ్లాదేశ్‌లో పర్యటించనున్నారు. ఈపర్యటనలో భాగంగా ఆమె భారత్‌లోని ఉన్నతాధికారులను కూడా కలవపనున్నారు.ఈ పర్యటనలో ఆమెవెంట అమెరికా విదేశాంగ సహాయమంత్రి డొనాల్డ్‌లూ ఉన్నారు.

# మోడీ ఫ్రాన్స్ పర్యటనలో కీలక ఆయుధ కొనుగోళ్లు

## పర్యటనకు ముందే మంత్రి వర్గ విస్తరణకు అవకాశం


**న్యూఢిల్లీ, జులై10:** ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం జులై 14 సందర్భంగా ప్రత్యేక అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పారిస్ వెళుతున్నారు. ప్రధాన మోడీ పర్యటన నేపథ్యంలో భారత్, ఫ్రాన్స్ దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం మరింత విస్తరించనుంది. ఇప్పటికే ఫ్రాన్స్ నుంచి శత్రుభీకర రాఫెల్ యుద్ధ విమానాలను అందుకున్న భారత్, మోడీ పర్యటనను మరిన్ని ఆయుధ కొనుగోళ్లకు అవకాశంగా మలుచుకోనుంది. మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా 26 రాఫెల్ యుద్ధ విమానాలు, 3 స్కార్పియన్ క్లాస్ జలాంతర్గాముల కొనుగోలుకు మేక్రాన్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ముందు భారత నేవీ పలు ప్రతిపాదనలు ఉంచింది. ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరితే 22 సింగిల్ సీటర్ రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలతో పాటు 4 ట్రైనర్ ఎయిర్ క్రాఫ్టులు కూడా భారత్‌కు అందచేస్తారు. హిందూ మహాసముద్రంలో అరేబియా సము ద్రంలో భద్రతా సవాళ్లు పెరిగిపోతున్న నేపథ్యంలో భారత నేవీ ఆయుధాల కొరతను ఎదుర్కొంటోంది. రాఫెల్ యుద్ధ విమానాలు, స్కార్పియన్ సబ్‌మెరైన్లు అత్యవసరంగా కావాలని నేవీ కోరుకుంటోంది.



ఒకవేళ ఫ్రాన్స్ గనుక రాఫెల్ మెరైన్ ఎయిర్ క్రాఫ్టులను అందిస్తే, ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి కార్యకలాపాలు సాగించనున్నాయి. ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటనకు ముందు కేంద్ర మంతివర్గ విసర్ణ ఉండవచ్చునని జోరుగా వార్తలు వస్తున్నాయి. జులై 14 నుంచి 16 మధ్య మోడీ ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. అంతకంటే ముందే బుధవారం మంత్రవర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యే లోపు మాత్రం విస్తరణ ఉండవచ్చునని భావిస్తున్నారు. ప్రధాని మొదటి టర్మ్ మూడుసార్లు తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ప్రస్తుత రెండో టర్మ్ ఇప్పటికే రెండుసార్లు మార్పులు చేర్పులు చేయగా, ఇది మూడోసారి అవుతుంది. ఈసారి ఏకంగా 20 మంది కొత్తవారికి కేబినెట్లో చోటు దక్కవచ్చునని భావిస్తున్నారు. త్వరలో పలు రాష్ట్రాల్లో కీలక అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏ వర్గాల్లోను అసంతృప్తి లేకుండా ఈసారి కేబినెట్ విస్తరణ ఉంటుందని అంటున్నారు.

# ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరిరంగన్‌కు గుండెపోటు

**న్యూఢిల్లీ, జులై10:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ చైర్మన్ డా.కృష్ణస్వామి కస్తూరి రంగన్‌కు గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న 83యేల్ల కస్తూర రంగన్‌కు గుండెపోటు రాగా మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. కస్తూరిరంగన్ గతంలో జెఎన్‌యు ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ చైర్మన్‌గా పనిచేశారు. 2003, 09 మధ్య రాజ్యసభ సభ్యుడిగాను ఉన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం రద్దయిన ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోడీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ము సాయిదా కమిటీకి



కస్తూరి రంగన్ అధ్యక్షుడిగా ఉన్నారు. కస్తూర రంగన్‌కు గుండె పోటు రావ డంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు.

# 'శివసేన'పేరును మా తాతగారు సూచించారు

## శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే



**ముంబయి, జులై10:** మహా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే విదర్భ పర్యటనలో రెండో రోజు అత్యంత భావోద్వేగంతో మాట్లాడారు. శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్ థాకరే సూచించారని, ఆ పేరును ఎన్నికల కమిషన్ ఇతరులకు ఇవ్వకూడదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చునన్నారు. తాను ముఖ్యమంత్రి పదవిని పొందాలని ఎన్న డూ కోరుకోలేదని, అయితే శివసేన పార్టీకి ఆ పదవి లభించాలని కోరుకు న్నానని చెప్పారు. తన తండ్రి బాలాసాహెబ్ థాకరేకు తాను ఇచ్చిన హామీకి అనుగుణంగానే శివసేనకు ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుకున్నానని చెప్పారు. విదర్భలో పర్యటిస్తున్న థాకరే సోమవారం అమరావతి సభలో మాట్లాడారు. పార్టీలను చీల్చడం కొత్త విషయం కాదని, ఇప్పుడు మాత్రం ఏకంగా వాటిని దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. శివసేన పార్టీ పేరును ఏక్‌నాథ్ షిండే వర్గానికి కట్టబెడుతూ ఇసి తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్‌థాకరే సూచించారని, ఆ పేరును ఇతరులకు ఇచ్చే అధికారం ఇసి లేదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చన్నారు. శివసేన పేరు, ఎన్నికల గుర్తు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని వర్గానికి చెందుతాయని ఎన్నికల కమిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉద్ధవ్ థాకరే వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సుప్రీంకోర్టు దీనిని సోమవారం విచారణకు స్వీకరించింది. ఈ నెల 31న విచారణ జరుపుతామని తెలిపింది. శివసేన మాదిరిగానే ఎన్సీపి కూడా చీలిపోయిన సంగతి తెలిసిందే. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిని ఆయన సమీప బంధువు అజిత్ పవార్ చీల్చి, తన వర్గంలోని ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి, శివసేన కూటమి ప్రభుత్వంలో చేరారు. శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందనే భయంతోనే అజిత్ పవార్ వర్గాన్ని ప్రభుత్వంలో చేర్చుకున్నారని కొందరు విమర్శిస్తున్నారు. దీనిపై ఉద్ధవ్ స్పందిస్తూ 2019లో శాసనసభ ఎన్నికల్లో గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని రెండున్నరేళ్ల చొప్పున బిజెపి, శివసేన పంచుకోవాలని నిర్ణయం జరిగిందని, ఈ మేరకు అమిత్ షా హామీ ఇచ్చారని చెప్పారు. ఎన్నికల అనంతరం బిజెపి ఈ హామీని నిలబెట్టుకుని ఉంటే, ఇప్పుడు ఇతర పార్టీల తివాచీలను మోయవలసిన అవసరం వచ్చేది కాదన్నారు.కొత్త తలనొప్పులను బిజెపి ఎలా నిభాయించగలదో చూస్తానన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

*చిట్యాలరూరల్, జూలై 10, ప్రభాతవార్త*



సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఆసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోయ శ్రీనివాసులు డిమాండ్‌చేశారు. తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని చిట్యాల మండల కేంద్రానికి చెందిన భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు, ఆసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో హైదరా బాద్ లోని పీఆర్టీయూ భవనంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్రశిక్షలో పనిచేస్తున్న 21వేల మంది కాంట్రాక్టు ఉద్యో గులైన సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, సిస్టం అనాలిస్టులు, ఐఈఆర్‌పీ, మెసెంజర్లు, కేజీ బీవీల్లోని సీఆర్టీలందరినీ క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర నూతన అధ్యక్షురాలుగా స్వరూప రాణి, ప్రధానకార్యదర్శిగా దుండిగల్ యాదగిరి, కార్యనిర్వాహక అధ్య క్షుడుగా కె.విజయాచారి, ఉపా ధ్యక్షులుగా కృష్ణారెడ్డి, మహిళ విభాగం అధ్యక్షు రాలుగా జి.సునీత, సహాయ కార్యదర్శిగా క్రాంతి కుమార్, దుర్గం శ్రీనివాస్, కోశాధికారిగా రాజ్యలక్ష్మి, గౌరవాధ్యక్షులుగా శ్రీధర్‌రెడ్డి, ముఖ్య సలహా దారుడిగా టీ.ప్రవీణ్ కుమార్, అధికార ప్రతినిధిగా శ్రీపదాల రవి మాధవ్, సలహాదారులుగా సురేందర్, సంతోష్ కుమార్‌లతో పాటు పలువురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డె సైదిరెడ్డి జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, జూలై 10 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామన్‌గుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండలపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని బిఆర్ఎస్ కార్యా లయంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు హాజరై శాలువావతో సైదిరెడ్డిని సన్మానించి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయ కులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, బొల్లెద్దు యాదయ్య, చెరుకు నర్సింహ, శ్రీరామోజు సత్యనారాయణచారి, ఊట్కూరి శంకర్, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, పోగుల అంజయ్య, వల్లపు రమేష్, పలుస సందీప్ తదితరులు పాల్గొనా న్నరు.

## ఘనంగా కంచర్ల వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*చిట్యాలరూరల్, జూలై 10, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల వెంకట్‌రెడ్డి జన్మదిన వేడు కలను చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో కంచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ఫౌండేషన్ చైర్మన్ మామిడి ప్రశాంత్‌గౌడ్ తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన క్రికెట్ క్రీడా పరికరాలను ఫౌండేషన్ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్నగౌడ్, వార్డుసభ్యుడు మామిడి నగేష్, మాజీ ఉపసర్పంచి రుద్రారపు శ్రీను, నాయకులు బాజ నరసింహ, కొండ శేఖర్, రుద్రారపు లక్ష్మణ్, మహమ్మద్ షరీఫ్, చొల్లేటి సతీష్, ఉమర్, నాగరాజు, చందు, నరేష్, భూషి పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాల పంపిణీ

*పెద్దవూర, జూలై 10 ప్రభాతవార్త:*



మండలంలోని ఎంపిపిఎస్ చలకుర్తి పాఠశాలలో ఆ పాఠశాలలో పనిచేస్తున్న అపన్న సార్ వారి కుమారుడి జన్మదిన సందర్భంగా నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు జార్జీ, స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు లక్ష్మిప్రభ, ఉపాధ్యాయులు నజీర్, శాంత తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనులను త్వరగా పూర్తి చేయాలి

*చిట్యాల, జూలై 10 ప్రభాతవార్త*

చిట్యాల మున్సిపాలిటీలోని మిషన్ భగీరథ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర మ్రన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 12వ వార్డు శివాజినగర్‌లో జరుగుతున్న మిషన్ భగీరథ, సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. పనిలో నాణ్యతా ప్రమా ణాలు పాటించాలని, రోడ్డు మధ్యలో కట్టలా లేకుండా సమానంగా సీసీ రోడ్డు పోయాలని, పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, గంటా శ్రీనివాస్‌రెడ్డి, గండమల్ల శంకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 12న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

*దేవరకొండ,10జులై,ప్రభాతవార్త:*




విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న పాఠశాలలు, కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఒక వైపు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దందా కొనసాగుతుంటే ,మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని వారు మండిపడ్డారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబందించి రూ.5177కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్‌లో నల్లగొండ జిల్లాతో పాటు వివిద మండలాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నూనె సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, బొడ్డుపల్లి అర్జున్, సిద్దార్థ, శ్రీకాంత్, ఆంజనేయులు, ఉడుతల కౌశిక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.




## నేడు కలిమెరకు ఎమ్మెల్యే చిరుమర్తి రాక

*కట్టంగూర్, జూలై 10 ప్రభాతవార్త*



నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మంగళవారం మండలంలోని కలిమెర గ్రామానికి విచ్చేయనున్నట్లు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈమేరకు వారు వివరాలను వెల్లడిస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తొలుత గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాన చేస్తారని, అనంతరం బిసి కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన, మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీతోపాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు హాజరుకావాల్సిందిగా కోరారు.

## విఆర్ఎ కుటుంబానికి చేయూత

*డిండి, జూలై 10 ప్రభాతవార్త*



ఈనెల 4వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిని డిండికి చెందిన విఆర్ఎ పొలం శేఖర్ కుటుంబానికి తమవంతు సహాయంగా రెవెన్యూ ఉద్యోగులు, గ్రామస్తులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈమేరకు వారు సేకరించిన రూ.1,50,202లను మండల తహశీల్దార్ చంద్రశేఖర్ చేతులమీదుగా సోమవారం శేఖర్ తల్లి పొలం నారమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విఆర్ఎ జెఎసి చైర్మన్ కోరె యాదగిరి, కో చైర్మన్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి లతీఫ్, ప్రసాద్, కాంపల్లి వెంకటయ్య, జనార్ధన్, పొలం శ్రీను, బైరాపురం వెంకటేష్, నల్ల మనోహర్, శేఖర్, ఎం.కవిత, గేల్వాలమ్మ, శ్రీరాములు, పెద్దయ్య, నరేందర్, రామస్వామి, వాలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికుల బకాయిలను విడుదల చేయాలి

*మాడ్గులపల్లి, జులై 10 ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజనం కార్మికుల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని, పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా పాఠశాల విద్యార్థులు మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ టియు జిల్లా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అప్పులు చేసి వంటచేసి పెడుతున్న మధ్యాహ్న భోజనం కార్మికులకు నెలల తరబడి వంట బిల్లులు, వేతనాలు విడుదల చేయకపోవడంవల్ల అప్పుల పాలవు తున్నారన్నారు. విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు పెరుగుతున్న ధలరకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. పెండింగ్ బిల్లులు, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీ నర్ ఖమ్మంపాటి పరశురాములు, మధ్యాహ్నభోజనం కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు రేణుక, నీలమ్మ, సైదమ్మ, జ్యోతి పాల్గొన్నారు.



# మధ్యాహ్నం భోజన కార్మికులకు 26వేల వేతనం ఇవ్వాలి

**హాలియా, ప్రభాతవార్త. జూలై 10:**
మధ్యాహ్న భోజన కార్మికులు గత 20 సంవత్సరాల నుంచి చాలీ చాలనీ మెను చార్జీలతో చాలెడు జీతంతో బారెడు కష్టం చేస్తున్నారని తక్షణమే వీరికి 26 వేలు వేతనం ఇవ్వాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన టోకెన్ సమ్మె మొదటి రోజు అనుముల మండల ఎంఈవో బాలుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న కార్మి కులకు వేతనం పెంచుతామని సంవత్సరం కింద ప్రకటించారని కానీ నేటికి అచరణలో అమలు కావడం లేదన్నారు. తక్షమే జీవో ఎంఎస్ నెంబర్ 8 ప్రకారం ఏరియర్స్‌తో సహా వేతనాలు చెల్లించాలని, పెరిగిన నిత్యావసరాల వస్తువుల ధరకు అనుకూలంగా కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించా లన్నారు. అదే విధంగా పీఫ్, ఈఎస్ఐ ఇతర చట్టబద్ద సౌకర్యాలను కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈనెల 12న నిర్వహించే కలెక్టరేట్ ధర్నాను



జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు లక్ష్మమ్మ, అలివేలు, వెంకటమ్మ, మట్టమ్మ, నారమ్మ, ఇద్దమ్మ, లక్ష్మమ్మ, గౌస్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలపై ఆంక్షలు విడనాడాలి

**తిరుమలగిరి 10 ప్రభాతవార్త**
బాలికల పట్ల వివక్షతను విడనాడి అబ్బాయి అమ్మాయిలను సమానమే అని సమాజంలో అందరు ఒకటేనని ఆడ మగ తేడా లేకుండా చూడాలని మండల వైద్యాధికారి డాక్టర్ వందన అన్నారు. సోమవారం తిరుమలగిరి మండలం లోని వెలిశాల ఉన్నత పాఠశాలలో జరిగిన లింగ వివక్షత బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో మార్పు సొసైటీ, కస్తూరి ఫౌండేషన్, దళిత ఉమెన్ కలెక్టివ్ సహకారంతో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అబ్బాయి అమ్మాయి అనే బేధాభిప్రాయాలు లేకుండా చూడాలన్నారు. సమాజంలో బాలికల పట్ల చిన్న చూపు తగదని బాలికల కోసం చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండి చిన్న వయసులో బాలికలకు పెండ్లీలు చేయరాదని బాలికల ఆరోగ్య సూత్రాలను అనుసరించా లన్నారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ వాకు అందించిన సానిటరి న్యాప్కిన్లను అందజేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే పిహెచ్‌సిలో చూయించు కోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చు



నాయక్, ప్రధానోపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, మార్పు సొసైటీ బాధ్యులు విప్లవ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాల పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త. జూలై 10:**



అనుముల మండలం కొట్టాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు బొమ్మిశెట్టి రాంబాబు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలను సోమ వారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ చింత కయాల పద్మ మాట్లాడుతూ విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు దాస వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ నీలం మల్లయ్య, పాఠశాల ప్రధానో పాధ్యాయులు రుక్మారెడ్డి, ఉపాధ్యాయులు సౌమ్య, సీఆర్పీ శ్రీని వాస్, విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నగౌడ్ విగ్రహానికి స్థలం కేటాయించాలి

**అడ్డగూడూరు 10 ప్రభాతవార్త**



సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రతిష్టించేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని ఈ మేరకు యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి సోమవారం బిసి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపకులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు పూజారి సైదులు గౌడ్, బిసి రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు అనంతుల దేవానంద్, గౌడ సంఘం నాయకులు బుర్ర యాదయ్య, చిత్తలూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త. జూలై 10:**
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లను హాలియా ఉన్నత పాఠశాలలో స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు గుండా కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి అగస్టు 10వ తేదీ వరకు అప్లై చేసుకోవచ్చని టెన్త్‌లో జాయిన్ కావడానికి 14 సంవత్సరాలు నిండి రికార్డు సీటు, ఆధార్ కార్డు, పాస్‌ఫోటోలు, ఇంటర్‌కు పదవ తరగతి మెమో, టీసీ, ఆధార్‌ఖార్డు, ఫోటోలతో అడ్మిషన్‌లు పొందవచ్చని తెలిపారు. మిగితా వివరాలకు 9010750686 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**అడ్డగూడూరు 10 ప్రభాతవార్త**



మండల పరిధిలోని మానాయికుంట గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు కడారి వెంకన్న అంత్యక్రియలకు సోమవారం ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరై పాడె మోసారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని ధైర్యం చెప్పి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. తొలుతగా మండల కేంద్రంలో 5వ రోజు ధర్నా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆగడాలు పెరిగిపోయాయని ఆరోపించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేపల్లి రవి, ఇటికాల చిరంజీవి, పోలేబోయిన లింగయ్య, నిమ్మనగోటి జోజి, గ్రామశాఖ దేశబోయిన వీరయ్య, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్‌రాజ్, గూడెపు పాండు, యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్‌రెడ్డి, చిప్పలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

**జాజిరెడ్డిగూడెం 10 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ది సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో సోమవారం తిమ్మా పురం గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెసిఆర్, కెటిఆర్‌లను విమర్శించే స్థాయి మందుల సామేలుకు లేదు

**అడ్డగూడూరు 10 ప్రభాతవార్త**



కెసిఆర్, కెటిఆర్‌లను విమర్శించే స్థాయి మందుల సామేలుకు లేదని బిఆర్ఎస్ నాయకులు గూడెపు పరమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గురువు లాంటి కెసిఆర్‌ను మందుల సామేలు నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఉద్యమకారుడని గుర్తించి కేబినేట్ హోదా లాంటి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ పదవిని ఏకదాటిగా రెండుసార్లు ఇచ్చిన ఘనత కెసిఆర్‌దే అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించినన్ని రోజులు కెసిఆర్‌ను, కెటిఆర్‌ను పొగిడిన ఆ నోరే నేడు పదవులు లేకపోయే సరికి విలువలు మరిచి మాట్లాతున్నావంటే ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా మందుల సామేల్ కెసిఆర్, కెటిఆర్‌లకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, బిఆర్ఎస్ మండల నాయకులు గూడెపు నరేష్, మేకల ప్రవీణ్, లక్ష్మణచారి, అఖిల్ యాదవ్, బొడ్డుగూడెం ఉప సర్పంచ్ చుక్క బాబు, బిఆర్ఎస్ మండల నాయకులు సూర్యకుమార్, సైదులు, మల్లయ్య, పాండు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**.....రాటకొండ రుద్రమదేవి**

**చింతపల్లి,10జూలై,ప్రభాతవార్త:**



అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణిలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందిస్తున్న పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. చింతపల్లి మండలంలోని కుర్మేడు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆమె ఆధ్వర్యంలో సోమవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి ఆరు నెలలపాటు తల్లిపాల ప్రాముఖ్యత , బిడ్డకు 6నెలలు నిండిన తరువాత అనుబంధ ఆహారం అవసరంపై తల్లులు, గర్భిణిలకు అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మేడు ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, దుర్గే షహివార్, మణెమ్మ, తల్లులు ,తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇస్మార్ట్ గ్రాండ్ లాంచ్

ఉస్తాద్ రామ్, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ క్రేజీ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించనుంది.. వారి కల్ట్ బ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ కోసం వీరిద్దరూ మళ్లీ కలిశారు. ఈసారి డబుల్ మాస్, డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతోంది.. పూరి కనెక్ట్స్ పై పూరీజగన్నాథ్, చార్మి కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విషురెడ్డి సిఇఒగా వ్యవహరిస్తున్నారు. సోమవారం కోర్‌టీమ్, కొంతమంది ప్రత్యేక అతిథుల సమక్షంలో డబుల్ ఇస్మార్ట్ లాంచ్ వేడుక




గ్రాండ్‌గా జరిగింది.. చార్మి క్లాప్ ఇచ్చారు. హీరో రామ్ పోతినేనిపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి స్వయంగా పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించారు. ముహూర్తపు సన్నివేశంలో ఇస్మార్ట్ శంకర్ ఆలియాస్ డబుల్ ఇస్మార్ట్ అని రామ్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఈనెల 12 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది. తెలుగు తమిళ, కన్నడ, మలయాళ , హిందీ భాషల్లో 2024 మార్చి 8న మహాశివరాత్రికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'బ్రో'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా సంగీత దర్శకుడు థమన్ మీడియాతో మాట్లాడారు.**

# 'బ్రో' ఎంతో మందిని కదిలిస్తుంది

**రీమేక్ చిత్రాలకు సంగీతం అందివంచటం అనేది ఛాలెంజ్ కదా?**

ఎవరెస్ట్‌ని అధిరోహించటం లాంటిది.. నాకు పవన్‌కల్యాణ్‌గారితో మూడు సినిమాలూ రీమేక్‌లో వచ్చాయి. వకీల్ సాబ్ గానీ, బీమ్లానాయక్‌గానీ, బ్రో గానీ సంగీతం పరంగా నేనుచేయాల్సింది చేస్తున్నాను.. సాంగ్స్ సినిమాకు హెల్ప్ చేస్తాయి.. వకీల్‌సాబ్ లో మగువ, మగువ వంటి పాటను కూడ మాసీగా ఫైట్‌కి ఉయోగించాం.. బ్రో అనే సినిమా విడుదలయ్యాక, ఎంతోమందిని కదిలిస్తుంది.. హత్తుకునే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి.. స్క్రీన్‌ప్లే, డైలాగులు అద్భుతంగా ఉంటాయి.. త్రివిక్రమ్‌గారి రచన సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లింది.. ఇక పవన్‌కల్యాణ్‌గారు ఉన్నారంటే సహజంగానే సినిమా స్థాయి పెరుగు తుంది..

**మాతృక ప్రభావం మీ సంగీతంపై ఉందా?**

ఒరిజినల్ ఫిల్మ్‌లో పాటల్లేవు.. నేపథ్య సంగీతం మాత్రం బాగా చేశారు.. అక్కడ ఆ పాత్ర సముద్రఖనిగారు చేశారు కాబట్టే అది సరిపో తుంది.. కానీ ఇక్కడ పవన్‌కల్యాణ్ గారు కాబట్టి ఇంకా ఎక్కువ వర్క్‌చేయాల్సి ఉంటుంది. ఆయన తెర మీద కన్పిస్తే చాలు సంగీతం అడిగేస్తాం... అందుకే బ్రో శ్లోకం స్వరపరిచాం.. నేపథ్య సంగీతం పరంగా అయితే చాలా సంతోషంగా ఉన్నాను. ఉన్నతస్థాయిలో ఉంటుంది.



**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పాట అంటే ఏమైనా ఛాలెంజింగ్‌గా అన్పించిందా?**

ఆ పాటను మాస్‌గా చేయలేం.. సామెతలు లాగానే చెప్పాలి.. ప్రత్యేక గీతాలు లాంటివి స్వర పరచలేం.. ఇది అలాంటి సినిమాకాదు.. కొననఇన పరిధులు ఉన్నాయి.. కాలం ఎంత ముఖ్యం అనే దానిపై ఒక ప్రమోషనల్ సాంగ్ చేస్తున్నాం. త్వరలో తేజ్ డ్యూయట్ సాంగ్ ఒకటి రానుంది.. అలాగే శ్లోకాలను అన్నింటినీ కలిపి ఒక పాటలా విడుదల చేయబోతున్నాం.. అంత కాకుండా క్లైమాక్స్‌లో ఒక మాంటేజ్ సాంగ్‌కి సన్నాహాలు చేస్తున్నాం. మొత్తం నాలుగు పాటలు ఉంటాయి. పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ అద్భుతంగా నటించారు. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి.

**పవన్‌కల్యాణ్‌కు మ్యూజిక్ చేయటం ప్లెజరా? ప్రజరా?**

ఒక అభిమానిగా ప్లెజర్.. అభిమానుల నుంచి ప్రెజర్ (నవ్వుతూ) ..అలాంటి ఒత్తిడి ఉన్నపుడే మన అనుభవం సహాయపడుతుంది.. సినిమాను బట్టి సంగీతం ఉంటుంది. భీమ్లానాయక్ సినిమాలో మాస్ పాటలకు ఆస్కారం ఉంది కాబట్టి..లాలా బీమ్లా.. వంటి పాటలు చేయగలిగాం.

**తమ్ముడు సినిమాలోని 'వయ్యారి భామ..' సాంగ్ వస్త్రధారణలో పవన్‌కల్యాణ్ కన్పిస్తున్నారు కదా.. ఆ సన్నివేశం గురించి చెప్పండి?**

మీరు సినిమాచూడండి.. ప్రతి సన్నివేశం నచ్చుతుంది.. పవన్‌కల్యాణ్ చాలాబాగా చేశ్శారు.. చాలా రోజుల తర్వాత నేను వేరే పవన్‌కల్యాణ్‌గారిని చూస్తున్నాను. ఈసినిమాలో వకీల్‌సాబ్, బీమ్లానాయక్ సినిమాలకు భిన్నంగా కొత్త పవన్‌కల్యాణ్‌గారిని చూస్తాం.

**మీ సంగీతం ఎలా ఉండబోతోంది?**

బీమ్లానాయక్ తరహాలో బ్రో సినిమాలో మాస్ పాటలు ఉండవు.. సినిమాకు ఎలాంటి పాటలు అవసరమో అలాంటి పాటలు స్వరపరుస్తాను. సంగీతమైనా, సాహిత్యమైనా సినిమాలోని సందర్భానికి తగట్టుగానే ఉంటాయి.. సముద్రఖని గారు, త్రివిక్రమ్‌గారు లాంటి దిగ్గజాలు ఉఆన్నరు. ఈ కథలో ఏం కావాలో ఎలాంటి పాట రావాలో వారికి తెలుసు. దానికి తగ్గట్టుగానే పాటలు ఉంటాయి. బ్రో సినిమాలో పాటల్లోనూ, నేపథ్య సంగీతంలోనూ కొత్తదనం కన్పిస్తుంది. దర్శక, నిర్మాతలతో పాటు ఇతర యూనిట్ ఇప్పటికే ఈచిత్రం చూసి నేపథ్య సంగీతానికి కంటతడిపెట్టుకున్నారు. మేమందరం సినిమా పట్ల సంగీతం పట్ల చాలా సంతోషంగా ఉన్నాం.

**సోషల్ మీడియా ట్రోల్స్‌ని పట్టించుకుంటారా?**

ట్రోల్స్ చూస్తూనే ఉంటాను.. అందులోమంచిని తీసుకుంటాను.. చెడుని పక్కన పెట్టేస్తాను. ప్రశంసలు తీసుకున్నపుడు , విమర్శలు కూడ తీసుకోగలగాలి.. నేను సంగీతం మీద ఎంత శ్రద్ధ పెడతానో, సంగీతం కోసం ఎంతో కష్టపడతానో మా దర్శక,నిర్మాతలకు తెలుసు. కొందరేదో కావాలని సోషల్‌మీడియాలో విమర్శలు చేస్తే, మనం వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

**'గుంటూరు కారం' సినిమా గురించి చెప్పండి?**

ఆరు నెలల నుంచి దానిమీద పనిచేస్తున్నాం.. బయట జరిగే అసత్య ప్రచారాలను పట్టించుకోకండి... ఏదైనా ఉంటే నిర్మాతలే అధికారికంగా ప్రకటిస్తారు.. కావాలని ఎవరూ ఫ్లాప్ సినిమాలు చేయరు.. కొన్నిసార్లు సినిమా ఆలస్యమవ్వటం అనేది సహజం.. దానిని భూతద్ధంలో పెట్టి చూస్తే పదేపదే దాని గురించి రాయాల్సిన అవసరం లేదు.

**ఒకేసారి ఇన్ని సినిమాలకు ఎలా చేయగలుగుతున్నారు?**

నేను ఈస్థాయికి రావటానికి 25 ఏళ్లు పట్టింది.. నేర్చుకుంటూ, ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇంత దూరం వచ్చాను.. ఒత్తిడిని తట్టుకుని పనిచేయటం నేర్చుకున్నాను.. 2013-14 సమయంలో ఒకే ఏడాది నేను పనిచేసిన పదికి పైగా సినిమాలు విడుదలయ్యాయి. ఎన్ని సినిమాలు చేతిలో ఉన్నా.. నా వల్ల ఎపుడూ ఆలస్యం అవ్వదు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా కష్టపడి సమయానికి సంగీతం పూర్తిచేస్తాను.



# బి రెడీ ఫర్ సెకండ్ సింగిల్ జామ్ జామ్ ..

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. సెకండ్ సింగిల్ జామ్ జామ్ జజ్జనక.. ఈనెల 11న విడుదల కానుంది. మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది.. రామబ్రహ్మ సుంకర నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. మొదటి సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. ఇపుడు మరో ట్రీట్ రెడీ అయ్యింది. సెకండ్ సింగిల్ జామ్ జామ్ .. ఈనెల 11న విడుదల కానుంది.. ఈ పాట ప్రోమోను సోమవారం సాయంత్రం విడుదల చేశారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. అనిల్ సుంకర ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిషోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. చిరంజీవి, తమన్నా , కీర్తిసురేష్, సుశాంత్, రఘుబాబు, మురళీశర్మ, రవిశంకర్, వెన్నెల కిశోర్, తులసి, సురేఖావాణి, శ్రీముఖి, హైపర్ ఆది, వైవా హర్ష, ప్రదీప్, అనీ, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, వేణు టిల్లు, తాగుబోతు రమేష్ , రష్మీగౌతమ్, ఉత్తేజ్, వీర్, షావర్ ఆలీ, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు.



న్యూ ఫొటోలుక్: జాన్వీకపూర్

# 'బేబీ' ఫ్రెష్ అప్రోచ్ లవ్‌స్టోరీ



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిసి నటించిన చిత్రం బేబీ.. సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ సినిమా రూపొందుతోంది.. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీనుంచి విడుదలైన టీజర్, పాటలు ఇప్పటికే మంచి స్పందన రాబట్టుకున్నాయి.. ఈనెల 14న ఈచిత్రం విడుదల కాబోతోంది. ఈనేపథ్యంలో హీరో విరాజ్ అశ్విన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. ఈసినిమాలో నా పాత్ర పేరు విరాజ్.. తొలిసారి రియల్ నేమ్ క్యారెక్టర్ చేయటం సంతోషంగా ఉంది.. ఈసినిమాలో ఆనంద్, వైష్ణవి నా పాత్రలు చుట్టూ సహజంగా ఉంటాయి రియల్ వరల్డ్‌తో కనెక్ట్ అయినట్టు బిహేవ్ చేస్తుంటాయి.. నేను కాలేజ్ స్టూడెంట్ క్యారెక్టర్ చేస్తున్నాను. జీవితం గురించి ఏమీ తెలియని ఓ కుర్రాడు యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఈచిత్రం గురించి చెప్పాలంటే దర్శకుడు సాయి రాజేష్ ప్రతి విషయాన్ని జాగ్రత్తగా డీల్ చేశారు. ప్రతి క్యారెరకక్ట్‌కు ఒక బ్యాక్‌స్టోరీ చెప్పారు.. దాంతో నా క్యారెక్టర్ అలా ఎందుకు బిహేవ్ చేస్తుంది అనేది తెలిసిపోయి యాక్టింగ్ ఈజీ అయ్యింది. మాసినిమా ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. బేబీ సినిమాలో డైలాగులు ప్రత్యేకంగా ఉంటాయి. నా సినిమాల్లో ప్రాపర్‌గా థియేటర్ రిలీజ్‌కు వస్తున్న సినిమా ఇది.. ఇందులో ప్రతి క్యారెక్టర్‌కు యాక్టింగ్‌కు స్కోప్ ఉంటుంది.. నా క్యారెక్టర్‌కు కూడ యాక్టింగ్ స్కోప్ బాగుంది. ఈసినిమాలో ప్రేమను పెయిన్ ద్వారా చూపించాం.. అందుకే ఇదొక ఎమోషనల్ లవ్‌స్టోరీ అనుకుంటున్నారు. మంచి కాన్సెప్ట్ ఉన్న మూవీస్ సెలక్ట్ చేసుకుంటున్నాను.. ప్రస్తుతం మరీచిక అనే మూవీ చేస్తున్నాను. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టు ఉన్నాయి.

# అందుకే మళ్లీ రిలీజ్ : ఆర్.నారాయణమూర్తి



స్నేహచిత్ర పిక్చర్స్ బ్యానర్‌పై నేను తీసిన యూనివర్సిటీ సినిమా జూన్ 9న రిలీజ్ అయ్యిందని, అపుడు ఎండలు, వడగాల్పులు వలన సినిమా చూసేందుకు ప్రేక్షకులు బయటకు రాకవటం వల్ల నా సినిమా నలిగిపోయిందని ప్రముఖ నటుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. చూసిన కొద్దిమంది చాలా బాగా తీశావని, విద్యార్థుల ఎగ్జామ్స్ టైంలో పేపర్ లీకేజ్‌లు ఎందుకు జరుగుతున్నాయి.. ఎవరు జరుపుతున్నారు. అనే విషయాన్ని, ఉద్యోగుల ప్రశ్నపత్రాలను ఎందుకులీవకవుతున్నాయి? ఎవరు లీక్ చేస్తున్నారు. అనే విషయాన్ని చాలా బాగా చూపించావు దానివల్ల విద్యార్థులు , నిరుద్యోగులు ఎలాంటి కష్టాలకు గురవుతున్నారు అనే విషయాన్ని చాలా బాగా చూపించావని ప్రశంసించారని అన్నారు. మళ్లీ ఈచిత్రాన్ని వచ్చేనెల్లో విడుదల చేస్తున్నట్టు తెలిపారు. సహకరిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు ధన్యవాదాలు అని నారాయణమూర్తి పేర్కొన్నారు.

# రవితేజ,గోపీచంద్ మలినేని కొత్తచిత్రం





రవితేజ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని సక్సెస్‌ఫుల్ కాంబినేషన్.. వారి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ విజయాలను పూర్తిచేశారు. ఇపుడు బ్లాక్‌బస్టర్ కాంబో నాలుగోసారి చేతులు కలిపింది. ఈ ప్రాజెక్టును టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తోంది.. తాజాగా ఆర్‌టి4జిఎం సినిమా అధికారికంగా అనౌన్స్ చేశారు. గోపీచంద్‌మలినేని గత బ్లాక్‌బస్టర్ మూవీస్ క్రాక్, వీరసింహారెడ్డి లానే వాస్తవ సంఘటనల ఆధారంగా యూనిక్ అండ్ పవర్‌ఫుల్ కథను రాశారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో భయానక స్థితిలో ఉన్న ఓగ్రామం, కాలిపోతున్న ఇల్లు, డేంజర్ బోర్డు కన్పిస్తున్నాయి.. టెర్రిఫిక్‌గా ఉన్న ఈ పోస్టర్ క్యూరియాసిటీని పెంచుతోంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించనున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నారు.

# విజయభాస్కర్ కమ్‌బ్యాక్ మూవీ 'జిలేబి'





ప్రముఖ దర్శకుడు కె.విజయభాస్కర్ చాలా విరామం తర్వాత చేస్తున్న చిత్రం జిలేబి.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్‌ఆర్కే ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అంజు అశ్రాని ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో శివాని రాజశేఖర్ హీరో యిన్‌గా నటిస్తోంది. నటకిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో కన్పించ నున్నారు. ఇప్పటికే విడు దలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. జిలేబి హిలేరియస్ థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ అని టీజర్ భరోసా ఇచ్చింది. తాజాగా మేకర్స్ ఈసినిమా రిలజ్ డేట్‌ను అనౌన్స్‌చేశారు.. ఈనెల 21న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రిలీజ్ డేట్ పోస్టర్‌లో శ్రీకమల్, శివాని దేన్నో చాటుగా చూడటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సాంగ్



నవీన్ పోలిశెట్టి, అనుష్కశెట్టి కాంబినేషన్‌లో రూపొందు తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యూనిట్ బిజీగా ఉంది.. తాజాగా ఈచిత్రం నుంచి లేడీ లక్ అంటూ సాగే వీడియో పాటను రిలీజ్ చేశారు. లేడీ లక్ అంటూ సాగే పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. కార్తిక్ ఆలపించారు.. థమన్ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది.. హీరో, హీరోయిన్ల లుక్ ఆకట్టుకునేలా ఉన్నాయి.. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, పాటల కు మంచి స్పందన వచ్చింది.. స్టార్ హీరో ధనుష్ పాడిన పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది, అన్విత రవళి శెట్టి పాత్రలో అనుష్కశెట్టి, స్టాండప్ కమెడియన్ సిద్ధు పోలిశెట్టి పాత్రలో నవీన్ పోలిశెట్టి నటిస్తున్నారు.

# 'బ్లడ్ అండ్ చాక్లెట్' గీతాలు



లెజండరీ డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్స్ ఎస్‌పిక్చర్స్ పతాకంపై రూపొందిన ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్ వంటి చిత్రాలన్నీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అదే పంథాలో దర్శకుడు శంకర్ ప్రొడక్షన్‌లో మొదటసారి సస్పెన్స్ థ్రిల్లర్‌గా బ్లడ్ అండ్ చాక్లెట్ చిత్రాన్ని నిర్మించారు. షాపింగ్ మాల్, ఏకవీర వంటి సెన్సిబుల్ చిత్రాలను రూపొందించి, జాతీయ అవార్డు కూడ సొం తం చేసుకున్న వసంతబాలన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. అర్జున్ దాస్ హీరోగా, దుశా రా విజయన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈచిత్రం ఆడియోను దర్శకుడు శంకర్ చేతుల మీదుగా విడుదల చేశారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు.. దర్శకుడు శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా చూడగానే చాలా బాగా నచ్చిందన్నారు. మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంద న్నారు. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో జూలై 21న విడుదల కానుందని తెలిపారు. తెలుగులో ఎస్‌ఆర్‌డిఎస్ సంస్థ ఈచిత్రాన్ని విడుదల చేయనుంది.. వనితా విజయ్‌కుమార్, అర్జున్ చిదంబరం, సురేష్ చక్రవర్తి తదితరులు నటించారు.


# 'స్లమ్ డాగ్ హాజ్బెండ్' ప్రీరిలీజ్ వేడుక

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హాజ్బెండ్'. చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా మూవీ రిలీజ్ డేట్‌ను జూలై 12 పోస్టర్‌ను హీరో సత్యదేవ్ విడుదల చేశారు. సత్యదేవ్ మాట్లాడుతూ, ఈచిత్రం కాన్సెప్ట్ ముందే




తెలుసని,జ్యోతిలక్ష్మి టైంలోనే విన్నానని అన్నారు. కానీ ఇంత ఎంటుర్‌టైనర్‌గా ఉంటుం దని అనుకోలేదన్నారు. ట్రైలర్ బాగుందన్నారు. ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటు న్నానని అన్నారు. నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడుతూ, మొదటి నుంచి ఈసినిమాకు ఇదే టైటిల్ అనుకున్నామని, ఈ టైటిల్ చూసి నేను స్క్రిప్టును విన్నానని అన్నారు. ఇది వినోదాత్మకంగా ఉంటుందన్నారు. కొత్త పాయింట్ ఆకట్టుకుంటుందన్నారు. సంజయ్ ఓ డాగ్ లవర్ అని, ఈసినిమా ఆయనకు రాసిపెట్టి ఉందన్నారు. కార్యక్రమంలో సంజయ్‌రావు, బ్రహ్మాజీ, దర్శకుడు శ్రీధర్, ప్రణవి మానుకొండ, కోప్రొడ్యూసర్ నిహార్ దేవెళ్ల, మైక్ టివి సిఇఒ చక్రధర్ మాట్లాడారు.

# ఏ మేకప్‌బ్రష్ వాడుతున్నారు?



మేకప్ వేసుకోవాలనుకునే వారు మొదట ఆలోచించేది ఎలాంటి బ్రష్‌లు ఎంచుకోవాలనే! అసలు ఎన్ని రకాలున్నాయో తెలుసుకుంటే.. ఎంతందంగా వేసుకోవచ్చో అర్థమైపోతుంది.

**ఫౌండేషన్ బ్రష్:** ఫౌండేషన్ ముఖమంతా సమానంగా పరుచుకునేందుకు ఈ బ్రష్‌ని వాడతారు. దీని కుచ్చులు కాస్త మందంగా ఉంటాయి. వాడే ముందు గోరువెచ్చని నీటిలో ముంచి తువాలు లేదా టిష్యూతో తుడిచి తర్వాత మేకప్ ప్రారంభిస్తే ముద్దలు ముద్దులుగా అతుక్కోదు .

**కన్సీలర్ బ్రష్..** ఇది కాస్త భిన్నగా ఉండి ఒత్తైన కుచ్చులతో ఫ్లాట్‌గా ఉంటుంది. చివర కొనదేలినట్లుగా ఉండటంతో కళ్ల అడుగునా, మచ్చలు కనపడకుండా సులువుగా కన్సీలర్ వేసుకోవచ్చు.

**కాంపాక్ట్ బ్రష్:** ఒత్తైన మెత్తని కుచ్చులతో గుండ్రంగా ఉంటుందీ బ్రష్, దీన్ని బ్రాంజర్ కోసమే కాదు, కాంపాక్ట్ వేసుకునేందుకూ వాడుకోవచ్చు. వేసుకున్నాక ఒకసారి దులిపేస్తే.. దానిపై పేరుకున్న దుమ్ము వదిలిపోతుంది. ఆపై సులువుగా రాసుకోవచ్చు.

**టాల్కం పౌడర్ బ్రష్:** ఇది లూజ్ పౌడర్ రాసుకునేందుకు ఉపయోగపడుతుంది. దీని బ్రిసిల్స్ వెడల్పుగా, విచ్చుకున్నట్లుగా ఉంటాయి. ఈ బ్రష్ వల్ల పౌడర్ సన్నని గీతలూ, చిన్నచిన్న లోపాలపై అదనంగా పేరుకోదు.

**ఐషాడో బ్రష్..** పొట్టిగా ఉండి మెత్తని కుచ్చులతో ఉన్న ఈ బ్రష్ కళ్లను మెరిసేలా చేస్తుంది. ఐ మేకప్ సమానంగా పరుచుకుంటుంది. ❑

# ఈ తరానికి సంప్రదాయం అందివ్వాలని..



'అమ్మ పెళ్లినాటిది', ఇది తమ్ముడు మొదటి జీతంతో కొన్నది'అలమరా తెరవాలే కానీ.. ప్రతిచీరతో మనకు ఏదొక జ్ఞాపకం ముడిపడి ఉంటుంది. భారతీయ సంప్రదాయానికీ ప్రతీక. అలాంటిదాన్ని 'అసౌకర్యం'పేరుతో ఈ తరం పక్కన పెట్టాడాన్ని తట్టుకోలేక పోయారామె. తన 'చీరస్మరణీయం' ద్వారా వాళ్ల మార్గంలోనే వెళ్లి దాని గొప్పదనాన్ని చాటుతున్నారు గొట్టాపు దుర్గప్రియ. ఆవిడ గూర్చి తెలుసుకుందాం..

ఒకప్పుడు ఇంటి పని, బరువులు మోయడం, పొలం పని.. దేన్నైనా చీరలోనే చేసేవారు. ఇప్పుడు పండగలప్పుడు కాసేపు కట్టుకోమన్నా 'అమ్మో.. మావల్ల కాదు' అనేవారే ఎక్కువ. చుడీదార్, లెహెంగాలు సంప్రదాయ దుస్తులేగా అంటారు. మన తెలుగు సంప్రదాయమే చీర కదా! 'కంఫర్ట్ లేదని చెప్పి పక్కన పడేస్తే దాన్ని ముందుకెవరు తీసుకెళతారు అనిపించింది. అందుకే 2020 అక్టోబరులో ఫేస్‌బుక్‌లో చీరస్మరణీయం ప్రారంభించా. మాది విజయవాడైనా పెరిగిందంతా చెన్నై. అక్కడ స్థిరపడి తెలుగు దూరమయ్యానన్న భావనతో నాన్న మమ్మల్ని పట్టుపట్టి తెలుగు చదివించారు. భాష, సంప్రదాయాలను మర్చిపోకూడదనే వారాయన, చెప్పులు వదిలేసినట్లు ఇతర భాషలనూ గుమ్మం బయటే వదిలి రావాలనే వారు. ఆయన ప్రభావంతోనే తెలుగు సాహిత్యంలో బిఏ చేశా. మావారు కెమికల్ ఇంజినీర్, ఆయన ఉద్యోగరీత్యా విదేశాలకు వెళ్లాం. మలేసియా తెలుగు సంఘంలో టీచర్‌గా చేశా. విదేశాల్లో ఉన్న తెలుగు వారికీ, ఇతరులకీ 16 ఏళ్లుగా తెలుగు బోధిస్తున్నా. నా విద్యార్థులు 3 వేలకు పైనే!

**ఆలోచన అలా...** విదేశాల్లో ఉన్నా.. ఏ కార్య క్రమమైనా నా ఎంపిక చీరే!

ఓసారి ఫేస్‌బుక్‌లో ఉత్తర భారతదేశానికి చెందిన చీర గ్రూపు చూశా. అందులో సంప్రదాయం కంటే గ్లామర్‌కే ప్రాధాన్యం. చీరను ప్రేమించే నాకు ఊపిరాడలేదక్కడ. వెంటనే బయటకు వచ్చేశా. కానీ నా మనసూరుకోలేదు. మనకో గ్రూపుంటే బాగుండునని కారులో వస్తూ 'చీరస్మరణీయం' ప్రారంభించా. నా ఆలోచన చెప్పినప్పుడు చీరకి గ్రూపేంటి అనడిగిందో అమ్మాయి. ఆడవాళ్లకి చీరంటే ఓ జ్ఞాపకం. అలమర తెరిస్తే చాలు.. 'తొలిసారి కట్టిన చీర, అమ్మ జ్ఞాపకం, ఫలానా వారు పెట్టారంటూ చెప్పుకొస్తారు. కొన్నాళ్లకు అది చిరిగి పోయినా ఫొటో దాన్ని గుర్తుకు తెస్తుందిగా అన్నా. అప్పుడామ్మాయే ఆలోచన భలేగుంది అంది. ఆనందంగా స్నేహితులందరినీ ఆహ్వానించా. తెలుగు పోస్టు, ఫొటోతోపాటు చీర ప్రత్యేకతను చెప్పమనేదాన్ని. ఒక్కక్కరుగా ఎందరో చేరారు. వీరిలో పెద్ద పెద్ద ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, రచయిత్రులు, గాయనులూ ఇలా ఎందరో, వెయ్యి మంది అయ్యాక సాయం కోసం గ్రూపులో యాక్టివ్‌గా ఉండే వారు, వనితలను అడ్మిన్లుగా చేర్చుకున్నా.

**అదో కుటుంబం...** వారానికి రెండు థీమ్‌లు ఇస్తాం. వేసవిలో పచ్చడి పెడుతూ ఫొటోకి తయారీని జోడించమన్నాం. నువ్వు ఆవకాయ, నీరావకాయ, మెంతి ఆవకాయ, మాగాయ అంటూ ఎన్నిరకాల పోస్ట్ చేశారో! ఓల్డెన్ శారీ -గోల్డెన్ శారీ పేరుతో ఒకే చీరని కొన్నేళ్ల క్రితం, ఇప్పుడు కట్టుకొని దిగిన ఫొట్లోను పంచుకోమన్నాం. నేను మా బాబు బారసాల రోజుది 28 ఏళ్ల తర్వాత కట్టుకుని పెట్టా. ఒకావిడ 39 ఏళ్లనాటి చీర ఆవిడని పెళ్లికూతురిని చేసినప్పటిది. ఇలా ఒక్కొక్కరూ జ్ఞాపకాలను పంచుకున్నారు. కొందరు ఫొటోతో పాటు కవితలు రాస్తుంటారు. ఇంకొకరు తిరుపతి విశేషాలు చెబుతుంటారు. పుస్తకాలు మంచి కథనాలు.. 70-80 ఏళ్లనాటి చీరలు.. పలస, పుట్టపాక, బొబ్బిలి కాటన్, పొందూరు, బందారు లంక.. అంటూ నేత ప్రత్యేకతలెన్నో పంచుకుంటూ ఉంటారు. మా గ్రూపులో దాదాపు 3 వేల మందున్నారు. మూడేళ్లలో ఒక్కసారీ ఇబ్బంది ఎదురవలేదు. ఓసారి నా ఆరోగ్యం బాగోకపోతే గ్రూపువాళ్లు ఎక్కడెక్కడి నుంచో చూడటానికి వచ్చారు. అది చూసి మా ఇంట్లో ఆశ్చర్యపోయారు. అందుకే చీరస్మరణీయాన్ని కుటుంబమని చెబుతుంటా. చీరకట్టుకునే సందర్భాన్ని ఆసక్తిని కలగజేయడమే మా గ్రూపు ఉద్దేశం. అలాగైనా తర్వాతి తరాలు దీన్ని కొనసాగించేలా చేయొచ్చన్న కోరిక. కొన్ని రాష్ట్రాల్లో 10 వేల మంది చీరలో మారథాన్ చేశారు. బైకు ప్రయాణాలు, డ్యాన్స్ వ్యాయామం వంటి ప్రయోగాలూ జరుగుతున్నాయి. అలా మన దగ్గర చేయాలనుంది. ❑




# నెట్టింట వెతుకుతున్నారా?

ఇంట్లో వాళ్లకు చిన్న నలత చేసినా వైద్యులను సంప్రదించే ఆడాళ్లు.. వాళ్ల అనారోగ్యాల్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇప్పుడు లక్షణాలను గూగుల్‌లో వెతికి నిర్ణయాలు తీసుకుంటున్న వారు పెరిగారు. ఓ అధ్యయనం ప్రకారం ఇలా చేస్తున్న వారిలో మహిళలే ఎక్కువ. ఇది సరికాదంటున్నారు నిపుణులు.

◆ మానవ శరీరమే ప్రత్యేకం. ఏ ఒక్కరి అనారోగ్యమూ ఒకేలా ఉండదు. ఉదాహరణకు వాంతులు అవుతున్నాయనుకుందాం. అందరూ గర్భవతులే అవ్వాలనేమీ లేదు కదా! అన్నం అరగకపోవడం, కడుపులో ఇన్ఫెక్షన్. ఇలా చాలా కారణాలుంటాయి. కడుపులోది అంతా బయటకు పోతుంది కాబట్టి, నీరసమూ సాధారణమే. వాంతులు, కళ్లు తిరగడం, నీరసం అని వెదికి, ఆ ఫలితాల ఆధారంగా మందులు తీసుకుంటే పప్పులో కాలేసినట్లేగా !

◆ ఈ నెట్టింట ఆధారపడే తీరు కొన్నిసార్లు ఒత్తిడినీ పెంచుతోందట. కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని వెతికితే.. గుండె జబ్బు ప్రమాదం అని రావొచ్చు. కానీ అందరికీ అది వర్తిస్తుందనేం లేదు. ఇతర అంశాలనూ పరిగణించాలి. ఆ ఫలితం చూసి అనవసర కంగారు, ఇతర అనారోగ్యాల పాలయ్యే అవకాశం ఉంది. కాబట్టి, శరీరం సహకరించట్లేదు అన్నప్పుడు వైద్యులను సంప్రదించడమే దారి.

◆ తీసుకెళ్లే వాళ్లు లేకపోవడం, ఒంటరిగా వెళ్లడం అయిష్టమా? అప్పుడు ఇంటర్నెట్ సాయం తీసుకోండి. అదెలాగంటే..



ఇప్పుడు ఎన్నో వేదికలు ఆన్‌లైన్ వైద్య సదుపాయం కల్పిస్తున్నాయి. నామమాత్రపు ఫీజు తీసుకుంటారు. ఇంటికొచ్చి చికిత్స చేస్తున్నవారూ ఉన్నారు. అలా ఉపయోగించుకుంటే పర్లేదు. అంతేకానీ నెట్ ఫలితాలపై ఆధారపడి సొంత వైద్యం చేసుకుంటే శరీరానికీ, మనసుకీ రెంటికీ దెబ్బే ! ❑

## చెలి చిట్కా

గారెల పిండి పల్చనయితే వడలు నూనెలో వేయగానే చిటపటలాడతాయి కదా. అలాంటప్పుడు ఆ పిండిలో కాస్త నెయ్యి కలిపితే ఈ సమస్య ఉండదు.



# కండరాల నొప్పులా ?

రోజులో గంటసేపైనా వ్యాయామాలు చేయాలని కొంతమందికి ఉంటుంది. అయతే రెండు మూడు రోజులకే కండరాలు, పాదాల నొప్పులు మొదలవుతాయి. దాంతో మూడు నాలుగు వారాల పాటు వర్కవుట్లకు దూరమవు తారు. గాయాల పాలవకుండా ఫిట్‌నెస్‌ను కాపాడు కోవడమెలా..


**స్మార్ట్‌గా..** వర్కవుట్లు చేసేటప్పుడు ధరించే దుస్తుల నుంచి పాదరక్షల ఎంపిక వరకు జాగ్రత్త వహించాలి. వ్యాయామం మొదలుపెడుతున్నామనే ఉత్సాహంతో రంగు నచ్చిందనో, డిజైన్ బాగుందనో నచ్చిన వాటిని కొనేయారాదు. ఎంత దూరం నడిచినా పాదాలకు అలసట తెలియని, కండరాలపై ఒత్తిడి కలిగించని మేలిరకం వాటిని ఎంచుకోవాలి. పాదాలకు చెమట పట్టినా దుర్వాసన ఇన్‌ఫెక్షన్లు రాకుండా చేసేవాటికి పెద్దపీట వేయాలి. ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకంగా స్పోర్ట్స్ వేర్ లభ్యమవుతున్నాయి. చెమటను పీలుస్తూ, శరీరానికి సౌకర్యవంతంగా అనిపించాలి. బిగుతుగా ఉంటే కండరాలపై ఒత్తిడి పెరుగుతుంది. దాంతో అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది.

**సరైనరీతిలో..** వ్యాయామాలను ఎంచుకొనేటప్పుడు శిక్షకుల సలహాలను పాటించాలి. శరీర బరువుతోపాటు, వయసునూ దృష్టిలో ఉంచుకొని ఎంచుకోవాలి. ఏయే వ్యాయామం ఎంతసేపు, ఎన్నిసార్లు ఎలా చేయాలో అవగాహన పొందాలి. కొత్తగా మొదలుపెట్టేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. లేదంటే కండరాలు, ఎముకలు గాయపడే అవకాశా లెక్కువ. దీంతోపాటు వ్యాయామాలు చేసేటప్పుడు, ఆ తర్వాత తీసుకోవా ల్సిన జాగ్రత్తలు తెలుసుండాలి. డీహైడ్రేట్ కాకుండా ద్రవ పదార్థాలు, పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి.



**రన్నింగ్‌లో..** వాంకింగ్ లేదా రన్నింగ్ చేయానలుకున్నప్పుడు మొదటిరోజే ఎక్కువ దూరం ప్రయత్నించడం మంచిది కాదు. ఇది కండరాలు , ఎముకలను ఆయాలపాలు చేస్తుంది. వ్యాయామం మాట అటుంచి, వారాల తరబడ విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. తక్కువ దూరంతో మొదలుపెట్టి క్రమేపీ దూరం పెంచాలి. అలాగే రోజూ కిలోమీటర్ల కొద్దీ పరుగుపెట్టాల్సి న అవసరం లేదంటున్నారు నిపుణులు. వారంలోనాలుగైదు రోజులపాటు రన్నింగ్, మిగతా రెండు రోజులు వేరే రకమైన వ్యాయామాలు చేస్తే చాలని సూచిస్తు న్నారు. ఇందుకు నిపుణులు లేదా శిక్షకుల సలహాలను పాటిస్తే మంచిది. ❑

# మెంతికూర చికెన్



**కావాల్సినవి :** బేబీ మెంతికూర కట్ట - ఒకటి, చికెన్-500 గ్రా, ఉల్లి పాయలు - రెండు, టమాటా-ఒకటి (గుజ్జుచేసుకోవాలి), అల్లంవెల్లుల్లిముద్ద - చెంచా, పెరుగు- పావుకప్పు, పసుపు- తగినంత, కారం- చెంచా, జీలకర్రపొడి - అరచెంచా, ధనియాలపొడి - అచెంచా, గరం మసాలా- అర చెంచా, లవంగాలు- మూడు, దాల్చిన చెక్క - చిన్నముక్క, జీడి పల్లీలు - ఐదు (నానబెట్టి రుబ్బి పెట్టుకోవాలి), ఉప్పు, నూనె- తగినంత

**తయారీ చేయు విధానం :** అడుగు మందంగా ఉన్న కడాయిలో నూనె పోసి వేడెక్కాక.. ఉల్లిపాయ ముక్కలని దోరగా వేయించి, స్టౌ కట్టేయాలి. చల్లారిన తర్వాత పెరుగుతో కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు మరో పాత్ర తీసుకుని చెంచా నూనె వేసుకుని మెంతికూరని పైపైన వేయించుకని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయలో నూనె వేసుకుని అందులో లవంగాలు, దాల్చిన చెక్కవేసి వేయించి.. అందులో ముందుగా రుబ్బి పెట్టుకున్న పెరుగు, ఉల్లి పాయ ముద్ద.. టమాటా గుజ్జు వేసుకోవాలి. అవి ఉడికిన తర్వాత కారం, పసుపు, జీలకర్ర పొడి, ఉప్పు, ధనియాలపొడి, అల్లంవెల్లుల్లి ముద్ద కూడా వేసుకోవాలి. రెండు నిమిషాల తర్వాత చికెన్ వేసి కూరని దాదాపుగా ఉడికిపోనివ్వాలి. చివరిగా జీడిపప్పు పేస్ట్, వేయించిన బేబీ మెంతికూర, గరంమసాలా వేసి కూరని మరో పది నిమిషాలపాటు ఉడికించుకుని దింపుకోవాలి. ❑

# ఈజీగా ట్విస్ట్ బన్ ..

**ట్రెడిషనల్, మోడ్రన్..** అవుట్‌ఫిట్ ఏదైనా బన్ హెయిర్‌స్టైల్‌తో లుక్ పూర్తి చేయడం ఈ కాలపు అమ్మాలకు కామనైపోయింది. ఈ క్రమంలోనే హై, లో, ట్విస్ట్, టాప్ నాట్, మెస్సీ.. తరహా బన్ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఇవి వేసుకోవడం కష్టమనుకుంటారు కొందరు. కానీ కొన్ని గ్యాడ్జెట్స్ వల్ల వీటిని క్షణాల్లోనే వేసేసుకొని అందంగా ముస్తాబైపోవచ్చంటున్నారు నిపుణులు. అలాంటిదే ఈ 'ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్'

**ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్...** పొడవాటి క్లిప్‌లా ఉండే దీనికి మధ్యలో చీలిక ఉంటుంది. ఇరువైపులా రెండు హుక్స్ ఉంటాయి. ఇప్పుడు బన్ హెయిర్‌స్టైల్ కోసం.. ముందు జట్టును నీట్‌గా దువ్వి పోనీ వేసుకోవాలి. ఆపై ఆఖర్లో కాస్త హెయిర్ వదిలేసి రబ్బర్ బ్యాండ్ పెట్టేసుకోవాలి. ఇప్పుడు ట్విస్ట్ బన్ రబ్బర్ క్లిప్ చీలికలో జుట్టు చివర్లను ఉంచి.. గుండ్రంగా పైవైపుగా చుట్టుకుంటూ రావాలి. ఆపై రౌండ్‌గా మలిచి రెండు హుక్స్‌ని ఒక దాంట్లో ఒకటి తొడిగేయాలి. ఇక చివరగా బన్ మొత్తాన్నీ సమానంగా పరచుకునేలా వెంట్రుకల్ని సర్దుకోవాలి. అంతే.. చూడ్డానికి ఎంతో అందంగా కనిపించే ఈ ట్విస్ట్ బన్



వేసుకోవడమూ సులభమే కదూ! ఇలాంటి ట్విస్ట్ బన్ హెయిర్ క్లిప్స్ ప్రస్తుతం మార్కెట్లో విభిన్న ఆకృతుల్లో, డిజైన్లలో లభ్యమవుతున్నాయి. ❑

# ఆహారశుద్ధి

భగవద్గీతలో శ్రీ కృష్ణపరమాత్ముడు 'యుక్తాహారం'ను గూర్చి చెబుతాడు యుక్తాహారం అంటే శాఖాహారమేనని కొందరు, కాదు మితాహారం అని కొందరు వ్యాఖ్యానిస్తారు. ఇతర కులస్థులు వండిన ఆహారాన్ని చద్ది అన్నాన్ని తినరాదన ఇమరి కొందరంటారు. మనకు తెలిసిన శ్రీరామకృష్ణ పరమహంస, వివేకానందుడు, రమణ మహర్షి ఇతర కులస్థులు వండిన ఆహారేన్ని, చద్ది ఆహార పదార్థాలను తిననట్లు వారి జీవిత చరిత్రలు తెలుపుతాయి. ధర్మ బద్ధంగా సంపాదించిన సొమ్ముతో చేయబడిన ఆహారం, శుభ్రంగా చేయబడిన ఆహారం స్వీకరింపదగినవంటూ గురునానక్ తన జీవితంలో ఆచరించి చూపారు. అయితే వారంతా అవతార పురుషులు, కారణ జన్ములు, దైవాంశ సంభూతులు, వారు ఏమి తిన్నా చెల్లు తుంది. మనం అలా చేయరాదు. మన కులస్థులు లేదా మనకంటే ఉన్నత కులానికి చెందిన వారు వండిన దాన్నే తినాలి, ఇప్పుడు చేసిన దాన్నే తినాలి, చద్దన్నాన్ని తినరాదు, అంటారు కొందరు.

మన శారీరక, మానసిక, ఆధ్యాత్మికాభివృద్ధి అంతా ఈ ఆహారంపైనే ఆధారపడిందనుకొంటారు. 'ఆహారం' అంటే నోటితో గ్రహించేదొక్కటేకాదు, కళ్ళతో గ్రహించేదీ, చెవులతో గ్రహించేదీ కూడా. ఆ ఆహారం మంచిదికాకపోతే మన మనస్సే కుళ్ళిపోయి భయంకర మానసిక రుత్మతలకు కారణమవుతుంది. ఆధ్యాత్మిక పతనానికి హేతువవుతుంది. నిమ్న కులాలవారి వంట, వారు శుభ్రంగా దాన్ని చేసి ఉంటే అది ఎలాంటి కీడు చేయదు. నీచ మనస్సు కలవారు చేసిన వంట చెప్పలేని హానిని కల్గిస్తుంది. రాత్రి చేసిన చద్దన్నం, సరైన జాగ్రత్తలు తీసుకొని నిల్వచేసింటే, చెప్పుకోదగ్గ శారీరక రోగాల్ని కల్గించదు. కానీ ఎప్పుడో ఏండ్ల క్రింద జరిగిన విషయాలను వనస్సులో భద్రంగా నిల్వచేసికొంటే అవి కుళ్ళి కంపుకొట్టి మనసును శరీరాన్ని, యావజ్జీవితాన్ని నాశనం చేస్తాయి. అందుకే ప్రస్తుతంలో జీవించు అని మహాత్ములంతా బోధిస్తారు. ఎక్కువ కాలం నిల్వచేసిన భౌతిక ఆహారం శారీరక ఆరోగ్యాన్ని చెడగొడుతుంది. ఎక్కువ కాలం నిల్వచేసిన మానసిక ఆహారం శరీరాన్ని మనస్సుని బుద్ధిని భ్రష్టుపట్టిస్తుంది.

రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# పిల్లలకు వీటిని అలవాటు చేద్దాం !

చిన్న పిల్లలన్నాక ముద్దు చేస్తాం.. మారాం చేస్తుంటే మరి మురిపెంగా చూస్తుంటాం.. ఏడిస్తే అక్కున చేర్చుకుంటాం. కానీ అన్ని సమయాల్లోనూ ఇది మంచిది కాదంటున్నారు నిపుణులు.

ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగులైతే పిల్లలతో గడిపే సమయం తగ్గుతోంది. దీంతో వాళ్లు అడిగిందల్లా కొనివ్వడం జరుగుతోంది. ఈ క్రమంలోనే వారికి కొన్ని అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్‌లో తల్లిదండ్రులు. స్నేహితులు, బంధువులతో ఎలా మెలగాలనేది వారికి అలవడుతుంది.

**అభ్యర్థన...** మీ పిల్లలకు బంధువులు స్నేహితుల నుంచి తమకు కావల్సిన వస్తువులేవైనా కావాల్సివస్తే వాటిని అభ్యర్థన పూర్వకంగా ప్లేజ్ అనే పదాన్ని వినియోగించి అడగాలని చెప్పాలి. ఈ పదాన్ని ఎప్పుడు. ఎక్కడ ఉపయోగించాలో దాని ప్రాముఖ్యతను వివరించాలి. అలా చెప్పడం వల్ల వారికి ఏ విధంగా మాట్లాడాలో తెలుస్తుంది.

**క్షమాపణ...** పిల్లలన్నాక తప్పులు చేయడం సహజం. అయితే అన్ని వేళలా ఇది శ్రేయస్కరం కాకపోవచ్చు. దీనిని



వారికి వివరిస్తూ తప్పు చేసినప్పుడు 'సారీ' చెప్పమనండి. ఇలా చేయడం వల్ల అవతలి వ్యక్తికి తమ పట్ల కలిగే భావనల్ని వివరించాలి. దానివల్ల జరిగే ప్రయోజనాన్ని చెప్పాలి. తప్పు చేశామనే అపరాధ భావన కలిగినప్పుడు క్షమాపణలు చెప్పడం నేర్చుకుంటారు.

**అనుమతి కోరడం..** ఒకరి వస్తువుని తీసుకునే ముందు వారి అనుమతి కోరమని చెప్పండి. ఇలా చెప్పడానికి మీరే వాళ్ల వస్తువులను అనుమతి అడిగి తీసుకుని ఉదాహరణగా చూపించండి. వారికి సులభంగా అర్థమవుతుంది.

**ధన్యవాదాలు..** స్నేహితులు, బంధువుల దగ్గర సాయం తీసుకుంటే వారికి 'థాంక్స్' చెప్పడం అలవాటు చేయండి. మీరు కూడా సాయం పొందినప్పుడు ధన్యవాదాలు తెలపడం మర్చిపోవద్దు.

**మధ్యలో మాట్లాడనివ్వద్దు..** కొంతమంది పిల్లలు పెద్దలు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మాట్లాడుతుంటారు. అలా చేయకూడదని చెప్పాలి. వారైదైనా చెప్పాలంటే పెద్దవాళ్ల సంభాషణ పూర్తయ్యేదాకా ఆగమని చెప్పండి. మరీ ముఖ్యమైన విషయమైతే ఇద్దరికీ సారీ చెప్పి, అప్పుడు తను చెప్పదలచుకున్నది వివరించాలని తెలపండి. ❑

# కెకెఆర్ సంచలన నిర్ణయం




## యాషెస్ 2023: ధోనీ రికార్డు బద్దలు కొట్టిన బెన్ స్టోక్స్!

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి విజయం సాధించింది. హెడింగ్లే వేదికగా జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 2 ,1 తగ్గింది. ఇదే జోరు కొనసాగించి నాలుగో టెస్టులో కూడా గెలవాలని ఇంగ్లండ్ అనుకుంటోంది. మూడో టెస్టు విజయంతో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అరుదైన రికార్డు సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా లెజెండ్ ఎంఎస్ ధోనీ రికార్డును బద్దలుకొట్టాడు. హెడింగ్లేటెస్టులో ఇంగ్లండ్ 251 పరుగుల టార్గెట్‌ను కేవలం 50 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. దీంతో అత్యధిక సార్లు 250 స్కోర్లను ఛేజ్ చేసిన జట్టు కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్ రికార్డు సృష్టించాడు. స్టోక్స్ కెప్టెన్సీలో ఇలా 250 స్కోరును ఛేజ్ చేయడం ఇంగ్లండ్‌కు ఇది అయిదో సారి కావడం గమనార్హం. ఇంతకు ముందు ఈ రికార్డు ఎంఎస్‌ధోనీ పేరిట ఉండేది. ధోనీ హయాంలో భారత జట్టు నాలుగు సార్లు 250 పరుగుల టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ అయిదు వికెట్లతో చెలరేగాడు. ఒకానొక సమయంలో ఇంగ్లండ్ ఈ మ్యాచ్ గెలవడం అసాధ్యంగా కనిపించింది. అయితే యువ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అరుదైన ఇన్నింగ్స్ ఆడాడు. వన్డే తరహాలో బ్యాటింగ్ చేసిన అతను ఈ క్రమంలో అత్యంత తక్కువ బంతుల్లో 1000 టెస్టు పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. అతనితో పాటు క్రిస్‌వోక్స్ కూడా రాణించాడు. ఇక మార్క్‌వుడ్ కేవలం 8 బంతుల్లోనే 16 పరుగులతో అజేయంగా నిలిచాడు. బంతితో కూడా అతను చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు తీసుకున్న అతను రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. దీంతో అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

ఆట



## ముగ్గురు భారత ఆటగాళ్లకు గుడ్‌బై!

**హైదరాబాద్:** ఐపిఎల్ 2024 సీజన్ నేపథ్యంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ 2023 సీజన్ వైఫల్యం నేపథ్యంలో జట్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండా ఇంటిదారిపట్టడంపై టీమ్ మేనేజ్‌మెంట్ ఆగ్రహంగా ఉంది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే నమోదు చేసిన కెకెఆర్ 12 పాయింట్లతో ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. రింకూసింగ్ సెన్సేషనల్ బ్యాటింగ్ మినహా కెకెఆర్ అభిమానులకు సంతోషాన్నిచ్చే అంశం ఒక్కటి కూడా లేదు. కెప్టెన్‌గా నితీశ్ పర్వాలేదనిపించినా స్టార్ ఆటగాళ్ల వైఫల్యం జట్టు ఓటములకు కారణమైంది. ముఖ్యంగా ఆండ్రీరస్సెల్, సునీల్ నరైన్, ఉమేశ్‌యాదవ్, లాకీ ఫెర్గూసన్, లిటన్‌దాస్ పెద్దగా ఆకట్టుకోలేక పోయారు. దాంతో కోల్‌కతా తరచూ టీమ్ కాంబినేషన్‌ను మార్చింది. యువ ఆటగాళ్లు నారయణ్‌జగదీషన్, మన్‌దీప్ సింగ్‌లు కూడా దారుణంగా విఫలమయ్యారు. ఈ క్రమంలోనే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు ముగ్గురు భారత ఆటగాళ్లపై వేటు వేసేందుకు కెకెఆర్ సిద్ధమయింది. వెన్నుగాయంతో ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ ఇంకా కోలుకోకపోవడంతో అతన్ని వేలంలోకి వదిలేయాలని కెకెఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతని స్థానంలో మరో భారత ప్లేయర్‌ను తీసుకోవాలనుకుంటోంది. ఐపిఎల్ 2024 సీజన్‌కు అయ్యర్ అందుబాటులో ఉంటే మాత్రమే అతన్ని కొనసాగించనుంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో మన్‌దీప్ సింగ్ దారుణంగా విఫలమయ్యాడు. 3 మ్యాచ్‌ల్లో 14 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో తుది జట్టు నుంచి మన్‌దీప్ సింగ్‌ను కెకెఆర్ తప్పించింది. ఈ యేడాది డిసెంబర్‌లో జరిగే ఐపిఎల్ 2024 మినీ వేలానికి ముందు అతన్ని కెకెఆర్ వదిలేసే అవకాశం ఉంది. నారయణ్‌జగదీషన్ దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన జగదీషన్ ఐపిఎల్ 2023 సీజన్‌లో దారుణంగా విఫలమయ్యాడు. 6 మ్యాచ్‌ల్లో 89 పరుగులే మాత్రమే చేశాడు. అత్యధిక స్కోర్ 36 మాత్రమే. ఓపెనర్‌గా ఒక్క ఇన్నింగ్స్ కూడా సరిగ్గా ఆడని జగదీషన్‌ను వదులుకునేందుకు కెకెఆర్ సిద్ధమైంది. ఇప్పటికే వదిలేసుకునే ఆటగాళ్లతో కెకెఆర్ ఓ జాబితాను సిద్ధం చేసుకుంది.



## రోహిత్ ఒక్కడినే విమర్శించడం అన్యాయం: హర్భజన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో టీమిండియా ఓటమికి రోహిత్ శర్మ ఒక్కడినే బాధ్యుడిని చేస్తూ విమర్శలు గుప్పించడం సరికాదని మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. క్రికెట్ అనేది టీమ్ గేమ్ అని, ఒక్కడి ప్రదర్శనతో ఫలితం రాదని తెలిపాడు. ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ కెప్టెన్సీ వైఫల్యంతోనే టీమిండియా ఓటమిపాలైందని భారత దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్‌తోపాటు ఇతర మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా స్పందించిన హర్భజన్‌సింగ్ వాటిని తప్పుబట్టాడు. మరో మూడు నెలల్లో వన్డే ప్రపంచకప్ ఉన్నందున బిసిసిఐ రోహిత్‌కు అన్నిరకాలుగా మద్దతుగా నిలవాల్సిన అవసరముందని హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. అప్పుడే కెప్టెన్‌గా అతను సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలడని హర్భజన్‌సింగ్ పేర్కొన్నాడు. భారత జట్టుతో పాటు ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ రోహిత్ శర్మను ఎంతో గౌరవిస్తారని హర్భజన్‌సింగ్ గుర్తు చేశారు. రోహిత్ శర్మ కెప్టెన్సీపై వస్తున్న విమర్శలు చూస్తున్నా. క్రికెట్ అనేది ఒక జట్టు ఆట. ఒక్క ఆటగాడి ప్రదర్శనతో ఫలితాలు రావు. ఏ ఒక్క ఆటగాడో జట్టును ఉన్నతస్థాయిలో నిలబెట్టలేడు. డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా బాగా రాణించలేదు. ఆ ప్రదర్శన గురించి మాట్లాడి ముందుకు సాగాలి. అంతేకానీ ఒక్క రోహిత్‌నే విమర్శించడం అన్యాయం. రోహిత్ మళ్లీ రాణిస్తాడు. బిసిసిఐ తన కెప్టెన్లందరికి ఏ విధంగానైనా మద్దతుగా నిలిచిందో రోహిత్‌కు కూడా అదే విధంగా అండగా నిలవాలి అని హర్భజన్‌సింగ్ బిసిసిఐకి రిక్వెస్ట్ చేశాడు.

## ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్ రవీంద్ర జడేజా

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియాలోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్‌గా గుర్తింపు సాధించిన భారత క్రికెటర్ రవీంద్ర జడేజా. మైదానంలో చురుగ్గా ఫీల్డింగ్ చేయడమే కాకుండా ఆల్‌రౌండర్‌గాను జడేజాకు



పేరుంది. కష్టకాలంలో భారత జట్టును ఓటమి అంచుల నుంచి అతడు గట్టెక్కించిన సందర్భాలు క్రికెట్ అభిమానులకు సుపరిచితమే. జడేజా ఫీల్డింగ్‌కు సంబంధించిన కొన్ని అద్భుతమైన విజువల్స్‌తో ఐసిసి ఓ వీడియోను షేర్ చేసింది.




## లక్నో సూపర్‌జెయింట్స్ హెడ్‌కోచ్‌గా ఆసీస్ మాజీ ఓపెనర్..

**న్యూఢిల్లీ:** వచ్చే ఐపిఎల్ సీజన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ ఇప్పటి నుంచే సన్నాహకాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఆ జట్టు తమ హెడ్‌కోచ్‌ను మార్చాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెచ్‌కోచ్‌గా ఉన్న ఆండీ ఫ్లవర్ కాంట్రాక్ట్ 2023 సీజన్‌తోనే ముగియడంతో ఆ జట్టు కొత్త కోచ్ అన్వేషణలో పడింది. ఈ పదవి కోసం ఎల్ఎస్‌జి మేనేజ్‌మెంట్ ఆసీస్ మాజీ హెడ్ కోచ్, ఆ జట్టు మాజీ ఓపెనర్ జస్టిన్ లాంగర్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై లాంగర్ కాని, ఎల్ఎస్‌జి యాజమాన్యం కాని ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, ఇరు వర్గాల మధ్య మంతనాలు జరుగుతున్నట్లు క్రికెట్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే వచ్చే సీజన్ నుంచి ఎల్ఎస్‌జి హెడ్‌కోచ్‌గా లాంగర్ వ్యవహరించే అవకాశం ఉంది. 52 ఏళ్ల జస్టిన్ లాంగర్ ఆసీస్‌ను 2021 టి20 వరల్డ్‌కప్ విజేతగా, బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చర్స్‌ను మూడుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఇదిలా ఉంటే కెఎల్ రాహుల్, కృనాల్‌పాండ్యాల నేతృత్వంలో, ఆండీ ఫ్లవర్ ఆధ్వర్యంలో ఎల్ఎస్‌జి గత రెండు సీజన్లలో ఓ మోస్తరు ప్రదర్శనలతో పర్వాలేదనిపించింది. ఈ రెండు సీజన్లలో ఆ జట్టు మూడో స్థానంలో నిలిచింది. వ్యాపార దిగ్గజం సంజీవ్ గోయెంకా కొనుగోలు చేసిన ఎల్ఎస్‌జి ఫ్రాంచైజీకి టీమిండియా మాజీ ఓపెనర్‌గౌతమ్ గంభీర్ మెంటార్‌గా, మోర్నీ మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా, జాంటీరోడ్స్ ఫీల్డింగ్ కోచ్‌గా, విజయ్ దాహియా అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు.

## చైనా ఆటగాడికి చుక్కలు చూపించిన లక్ష్యసేన్


### కెనడా ఓపెన్ టైటిల్ సొంతం



**న్యూఢిల్లీ:** భారత బ్యాడ్మింటన్ సంచలనం, కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్ లక్ష్యసేన్ మరోసారి అదరగొట్టాడు. కెనడా ఓపెన్ పురు =షుల సింగిల్స్ ఫైనల్‌లో ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ , చైనాకు చెందిన షై ఫెంగ్‌పై విజయం సాధించాడు. 21,18, 22,20 తేడాతో వరుస గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేసి టైటిల్ సాధించాడు. లక్ష్యసేన్‌కు ఇది రెండో బిడబ్ల్యుఎఫ్ సూపర్ 500 టైటిల్. ప్రపంచ 19వ ర్యాంకర్‌గా ఉన్న లక్ష్యసేన్ ప్రపంచ 10 వ ర్యాంకులో ఉన్న షై ఫెంగ్‌పై అసాధారణ ఆటతీరుతో కెనడా ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అతడిపై 4,2గా ఉన్న రికార్డును ఈ మ్యాచ్‌లో గెలిచి 5,2గా మార్చాడు. ఈ మ్యాచ్‌కు ముందు షై ఫెంగ్‌తో ఆరుసార్లు తలపడ్డ లక్ష్యసేన్ 4 సార్లు పై చేయి సాధించాడు. ఈ మ్యాచ్ విజయంతో ఆధిక్యాన్ని మరింత పెంచుకున్నాడు. 21 యేళ్ల లక్ష్యసేన్‌కు 2023లో ఇదే తొలి టైటిల్ కావడం గమనార్హం. జనవరి 2022లో ఇండియా ఓపెన్ గెలిచిన తర్వాత లక్ష్యసేన్ గెలిచిన రెండో బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ ఇదే కావడం విశేషం. తీవ్ర ఒత్తిడిలోనూ లక్ష్యసేన్ అద్భుతంగా రాణించాడు. ఫైనల్‌లో అసాధారణ ఆటతీరుతో సత్తా చాటాడు. ఈ టోర్నీ ఆసాంతం లక్ష్యసేన్ అద్భుత ఆట తీరును కనబర్చాడు. టోర్నీ ప్రారంభంలోనే నాలుగవ ర్యాంకర్ ఆటగాడు కున్లావుడ్ విటిడ్‌సర్న్‌ను ఓడించి తానేంటో నిరూపించుకున్నాడు. సెమీఫైనల్‌లో నాలుగో సీడ్ జపాన్‌కు చెందిన నిషిమొటోను చిత్తు చేశాడు. వరుస సెట్లలో 21,17, 21, 14తో ఓడించాడు. కేవలం 44 నిమిషాల్లోనే మట్టికరిపించాడు.

## మెటా థ్రెడ్స్ సరికొత్త రికార్డు!

**వాషింగ్టన్, జులై 10:** థ్రెడ్స్ యాప్ సరికొత్త సంచలనం సృష్టించింది. ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ మెటా లాంచ్ చేసిన వారంరోజుల్లోపే ఈ యాప్ 100 మిలియన్ల యూజర్లు దాటినట్ల పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం మధ్యాహ్నానికి 100 మిలియన్ యూజర్లను దాటింది. ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాగ్రామ్ యాప్‌కు లింక్ చేస్తూ థ్రెడ్స్ అనే యాప్‌ను యూజర్లకు అందించారు. యూరోపియన్ యూనియన్ మినహాయించి 100కిపైగా దేశాల యూజర్లు ఈ యాప్‌ను వినియోగించుకునే అవకాశం కల్పించారు. అలా ఈ యాప్ లాంచ్ అయ్యిందో లేదో తొలి రెండు గంటల్లోనే 20 లక్షల మంది ఖాతాలు తెరవగా, 4 గంటల్లో ఆ సంఖ్య 50 లక్షలకు చేరింది. రోజులు గడిచే కొద్దీ యూజర్ల సంఖ్య రాకెట్ వేగంతో దూసుకెళ్తుంది. యూజర్లు అంతకంతకూ పెరగడానికి ముఖ్య కారణం ఇన్‌స్టాగ్రామ్‌కు థ్రెడ్స్‌ను జత చేయడమే. ఇన్‌స్టా నెలవారీ 2.35 బిలియన్లకు పైగా యాక్టీవ్ యూజర్లు ఉన్నారు. వారే థ్రెడ్స్ యాప్‌నూ ఉపయోగించేందుకు మక్కువ చూపుతున్నారు. థ్రెడ్స్ యాప్‌ను ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు ఇంటిగ్రేషన్ చేసి ఉంది. ఇక్కడే యూజర్లకు సమస్యలు తలెత్తుతున్నాయి. థ్రెడ్స్‌కు లాగిన్ అవ్వాలంటే ఇన్‌స్టా అకౌంట్‌ను డీయాక్టివేట్ చేయాల్సి వస్తుంది. దానికి పరిష్కారం చూపేందుకు ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సేరి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో వినియోగదారులు ప్లాట్‌ఫారమ్‌లో వారి ప్రొఫైల్, పోస్ట్‌లను హైడ్ చేసి థ్రెడ్ అకౌంట్‌లను డీయాక్టివేట్ చేసుకోవచ్చు.



## ఈ వారం మార్కెట్లోకి నాలుగు ఐపిఒలు

**ముంబై, జులై 10:** ఈ వారం భారతీయ స్టాక్ మార్కెట్ చాలా బిజీగా ఉండనుంది. ఈ వారంలో నాలుగు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు రానుండగా, మరో ఐదు రోజుల్లో ఆరు కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ కానున్నాయి. ఈ వారం ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ మాత్రమే మెయిన్‌బోర్డ్ ఆఫర్‌గా రానుంది. ఈ ఐపిఒ జులై 12 ప్రారంభమై 14న ముగుస్తుంది.




ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు షేర్ ప్రైస్ బాండ్ రూ.23 నుంచి రూ.25గా ఉంది. సంస్థాగత కొనుగోలు దారుల కోసం దాని యాంకర్ బుకింగ్ జులై 11న ఒక రోజు పాటు తెరవనుంది. ఐపిఒలో 75శాతం క్యూఐబిలకు, 15 శాతం, 10 శాతం రిటైల్ పెట్టుబడిదారులకు రిజర్వ్ చేశారు. భవిష్యత్తు కోసం మూలధనాన్ని సమీకరించడానికి ఐపిఒ ప్రారంభించాలని నిర్ణయించిట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన మూడు ఐపిఒలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఇలు) కంపెనీలకు చెందినవి. జులై 7న యాంకర్ బుక్ ద్వారా రూ.6 కోట్లకుపైగా సేకరించిన తర్వాత, పాలిమర్ ఆధారిత ప్రొఫైల్ తయారీదారు కాకా ఇండస్ట్రీస్ ఆఫర్ జులై 10న బిడ్డింగ్‌కు తెరవనుంది. ఒక్కో షేరుకు రూ.55-58 ధరతో రూ.21.23 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఆఫర్ జులై 12న ముగుస్తుంది. సోలార్ ఎనర్జీ సొల్యూషన్ ప్రొవైడర్ అహాసోలార్ టెక్నాలజీస్ కంపెనీ రూ.12.85 కోట్ల ఐపిఒ కూడా జులై 10న ప్రారంభం కానుంది. దీని ఇష్యూ ధర ఒక్కో షేరుకు రూ.157గా నిర్ణయించారు. స్టాఫింగ్, అవుట్‌సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్ సర్వీస్ కేర్ ఐపిఒ జులై 14న ఓపెన్ కానుంది. 30.86 లక్షల షేర్లతో ఐపిఒ ఇష్యూ ధరను ఇంకా నిర్ణయించలేదు. కోల్‌కతాకు చెందిన ఆభరణాల విక్రయ సంస్థ సెన్కో గోల్డ్ జులై 14న లిస్ట్ కానుంది. ఇది గ్రే మార్కెట్‌లో షేరుకు చివరి ఇష్యూ ధర రూ.317కి 35శాతం ప్రీమియంతో ట్రేడవుతోంది.



## ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.22వేల కోట్లు

**ముంబై, జులై 10:** అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ మార్కెట్లో కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ ఈక్విటీల్లో భారీగా పెట్టుబడులను కొనసాగించారు. ఈ నెల మొదటి వారంలో దాదాపు రూ.22వేల కోట్ల విలువైన నిధులను విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) పెట్టుబడి పెట్టారు. గత కొన్ని వారాలుగా దేశీయ ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉండడం, ఇతర మార్కెట్ల కంటే భారత ఈక్విటీలపై విశ్వాసం పెరగడంతో ఎఫ్‌పిఐలు పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. ఇటీవల భారత షేర్ మార్కెట్ల రికార్డు ర్యాలీకి ఎఫ్‌పిఐలు కీలక మద్దతు ఇచ్చారు. ఇదే ధోరణి కొనసాగితే జులై నెలలో అత్యధికంగా విదేశీ నిధులు రావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతకుముందు మేలో రూ.43,838 కోట్లు, జూన్‌లో రూ.47,148 కోట్ల కంటే ఎక్కువ నిధులు ఎఫ్‌పిఐలు పెట్టవచ్చని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తెలిపింది. ఇటీవల అమెరికా ఫెడ్ మరోసారి కీలక రేట్లనుపెంచనుందనే సంకేతాలమధ్య రానున్న రోజుల్లో నిధుల ఉపసంహరణకు మొగ్గు చూపవచ్చని కూడా కోటక్ సెక్యూరిటీస్ తెలిపింది. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ప్రస్తుత నెలలో 7వ తేదీ వరకు ఎఫ్‌పిఐలు మొత్తం రూ.21,944 కోట్ల విలువైన భారతీయ షేర్లను కొన్నారు.

## 'ఫెడిలిటీ'కి సెబి రూ.కోటి జరిమానా

**ముంబై, జులై 10:** కేపిటల్ మార్కెట్స్ నియంత్రణ సంస్థ సెబి మార్కెట్లో జరిగే దాదాపు అన్ని అవకతవకలను డేగకన్నుతో పరిశీలిస్తూ ఉంటుంది. ఏవైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే, భారీగా జరిమానాలు విధిస్తుంది. మరికొన్ని సార్లు మార్కెట్ నుంచి బహిష్కరణ కు కూడా వెనకాడదు. ఫారెన్ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్(ఎఫ్‌పిఐ) నిబంధనలు ఉల్లంగించినందుకు గాను ఫిడిలిటీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీలపై సెబి చర్యలకు దిగింది. ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ మనీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఐఎంఎం) విషయంలో జరిగిన ఈ పొరపాట్లపై కోటి రూపాయల జరిమానా విధించింది. మెటీరియల్ ఇన్ఫర్మేషన్‌లో మార్పును తెలియచేయడంలో జరిగిన జాప్యం కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌పిఐగా ఎఫ్ఐఎంఎం నమోదైంది. కాగా దాని అనుబంధసంస్థ ఫిడిలిటీమేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీతో ఎఫ్ఐఎంఎం విలీనం చేయబడింది. తద్వారా సొంత ఎఫ్‌పిఐ రిజిస్ట్రేషన్ లేకుండానే, ఎఫ్ఐఎంఎంకు సంబంధించిన అకౌంట్ వినియోగించి ఎఫ్ఎంఆర్‌సి ట్రేడింగ్ కొనసాగించినట్లు సెబి గుర్తించింది. యేడాది 6నెలల 20రోజుల పాటు ఎఫ్‌పిఐ లైసెన్స్ లేకుండా 183 బై, 344 సెల్ లావాదేవీలు జరిగినట్లు సెబి న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందువల్ల మెటీరియల్ సమాచారంలో మార్పును అందించడంలో ఎఫ్ఎంఆర్‌సి విఫలమైంది.




## సైయంట్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 10:** సైయంట్ డిఎల్ఎం షేర్లు సోమవారం దలాల్ స్ట్రీట్‌లో ప్రీమియంలో లిస్టయ్యాయి. సైయంట్ డిఎంఎం కంపెనీ ఒక్కో షేరు రూ.403 వద్ద లిస్టయింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో దాని ఇష్యూ ధర ఒక్కొక్కటి రూ.265తో పోలిస్తే 52శాతం ప్రీమియంతో లిస్టయింది. బిఎస్ఇలో షేరు 51శాతం ప్రీమియంతో రూ.401 లిస్టయింది. లిస్టింగ్‌కు ముందు సైయంట్ డిఎల్ఎం షేర్లు గ్రే మార్కెట్‌లో ఒక్కో షేరుకు రూ.160-165 ప్రీమియంలో ట్రేడయ్యాయి. ఇది ఇష్యూ ధర రూ.265 కంటే దాదాపు 60 శాతం ఎక్కువ. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీ ఈ ఐపిఒ పెట్టుబడి దారుల మొదటి రోజు భారీగా రాబడి ఇచ్చింది. ఈ ఐపిఒ 71.35 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. జూన్ 27-30 మధ్య ఒక్కో షేరు ధర రూ.250-265 మధ్య సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ చేశారు. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్ల కోసం రిజర్వుఅయిన కోటా 95.87 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్‌ల పోర్షన్ 47.75 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కేటాయింపు 52.17 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఉద్యోగుల కోసం 2.60 రెట్లు మాత్రమే బుక్ అయింది. ఈ కంపెనీని 1993లో స్థాపించారు. సైయంట్ డిఎల్ఎం ఎలక్ట్రానిక్ తయారీ సేవలను బిల్డ్ టు ప్రింట్, బిల్డ్ టు స్పెసిఫికేషన్ సేవలతో సహా ఉత్పత్తి రూపకల్పన, వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన సౌకర్యవంతమైన తయారీ సేవలను అందిస్తుంది.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 10:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచీతూచీ వ్యవహరించారు. అయితే రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సూచీలకు కలిసొచ్చింది. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగించాయి. ఉదయం 65,482 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదుడుకులకు లోనైంది. ఇంట్రాడేలో 65,246-65,633 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 63.72 పాయింట్లు పుంజుకొని 65,344.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.10 పాయింట్లు పెరిగి 19,355.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాస్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. టైటాన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 'సీనియర్ సిటిజన్ కేర్' గడువు పొడిగింపు

**ముంబై, జులై 10:** ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సీనియర్ సిటిజన్ల కోసం అందిస్తున్న స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2020లో 'సీనియర్ సిటిజన్ కేర్' పేరుతో తీసుకొచ్చిన ఈ ప్రత్యేక ఎఫ్‌డి పథకం గడువును ఈ యేడాది నవంబర్ 7వరకు పొడిగించింది. ఈ పథకం కింద రూ.5 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు ఇచ్చే అదనపు వడ్డీ 0.50 శాతంతో పాటు, అదనంగా మరో 0.25శాతం వడ్డీని బ్యాంకు అందిస్తోంది. 5-10 సంవత్సరాల కాలానికి 7.75 శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. దీంతో ఈ పథకం ఎంచుకున్న సీనియర్ సిటిజన్లు సాధారణ ఖాతాదారుల కంటే 0.75శాతం ఎక్కువ వడ్డీ ఆదాయం పొందుతారు. ఇక సాధారణ ఎఫ్‌డిలో సీనియర్ సిటిజన్లకు బ్యాంకు అందిస్తున్న వడ్డీరేట్లు 7రోజుల నుంచి 10 యేళ్ల మధ్య కాలపరిమితులపై కనిష్టంగా 3.50 శాతం నుంచి గరిష్టంగా రూ.7.75 శాతం మధ్య వడ్డీ ఇస్తోంది. ఇందులో 4యేళ్ల 7 నెలల కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిపై అత్యధికంగా 7.75శాతం వడ్డీ అందిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

# 13వ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**ఆలేరు, జూలై 10, ప్రభాతవార్త:**
ఈ నెల 13వ తేదీన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పాల సెంటర్ నుండి ఏఎన్ఆర్ గార్డెన్ వరకు ర్యాలీ చేపడతామని, పశుసంవర్ధక శాఖ మంత్రి, తలసాని శ్రీనివాస యాదవ్, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం విప్ గొంగిడి సునీత, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు మోతుపల్లి నరసింహులు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మదర్‌డయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరవుతారని చెప్పారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాజపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన, మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్‌గా పొరెడ్డి శ్రీనివాస్, మిల్లర్స్ నుండి, మోటకొండూరు వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం, ఇమ్మడిరాంరెడ్డి, కుందే సంపత్, పాషికంటి శ్రీనివాస్, పత్తి



వెంకటేష్, కోరు కొప్పుల కిష్టయ్య, గుంటి శ్రీశైలం, భూషని వెంకటేష్, మరలా నాగరాజు, గొట్టిపర్తి బాలరాజు, గగులోతు మూతిరాజ్, ఎగిడి అశోక్, ఉప్పలంచి సత్యనారాయణ, గుండ్లగూడెం, సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లుగా పదవి బాధ్యతలు చేపడతారని తెలిపారు. పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి టీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# నేటి యువతకు స్ఫూర్తినిస్తున్న జిజేఆర్ కప్ క్రీడలు

## గండూరి పావని కృపాకర్

**సూర్యాపేట, జూలై 10, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలో అటహాసంగా ప్రారంభమైన జిజేఆర్ కప్ పట్టణ స్థాయి క్రీడోత్సవాల్లో బాగంగా సోమవారం 45వ వార్డులో ముగుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అత్యదిక సంఖ్యలో పాల్గొని రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామీణ పట్టణ స్థాయిలో మరుగునపడిన క్రీడాకారుల్లోని ప్రతిభను వెలిగే తీసేందుకే రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేటని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డిని మరియొక సారి గెలిపించుకొని హ్యాట్రిక్ సాధించాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, నాయకులు రాచకొండ శ్రీనివాస్, రంగు దిలీప్‌కుమార్, రఫీ,



తేరటపల్లి సతీష్, బజ్జూరు శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, లతీఫ్, వారి విజయ, డాక్టర్ దుర్గాబాయి, డాక్టర్ శిరీష, మాదవి, గూడురు నిర్మల, మంజుల కందిబండ జ్యోతి, ముప్పారపు విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో చదివిన విద్యార్ధులే మట్టిలో మాణిక్యాలు

**గుండాల ప్రభాతవార్త:**
గుండాల మండలం సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు స్కూల్ ఐడి(గుర్తింపు) కార్డులు బత్తిని విజయ్‌కుమార్ జ్ఞాపకార్థం వారి సోదరుడు యూనియన్ బ్యాంక్ మేనేజర్ రెండు తెలుగు రాష్ట్రాల ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ బత్తిని అర్జున్ గౌడ్ పంపిణీ చేశారు. ప్రభుత్వ బడిని ప్రోత్సహించాలని, ప్రభుత్వ బడిలో చదివిన విద్యార్థులే మట్టిలో మాణిక్యాలు అవుతున్నారని, పాఠశాల అంటే దేవాలయం లాంటిదని, మనకు బోధించే గురువు దేవుడిలాంటివాడని, వారు బోధించిన విద్యను సక్రమంగా విద్యార్థులు అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పండరి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని ఐలయ్య గౌడ్, ఆలేరు నియోజకవర్గ యువజన నాయకులు గూడ మధుసూదన్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొండపల్లి మొగులాల్, ఎగమాటి వేణుగోపాల్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ యమగాని రాములు, గడ్డమీది మహోదయ గౌడ్, సుద్దాల ప్రభాకర్ తేజ, మిర్యాల కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రావణ్, విద్యా కమిటీ చైర్మన్ బత్తిని



శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు అమరేందర్, ఖదీర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు ఐఎఫ్‌టియు మద్దతు

**రాజాపేట ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది 5వ రోజు సోమవారం సమ్మెలో భాగంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ సంఘీభావం తెలిపారు. ఈయనతోపాటు కాకళ్ల కనకయ్య, కొలంపాక బాలయ్య, మేక ఉపేందర్, గ్రామపంచాయతీ కమిటీ సిబ్బంది వేముల హేమలత, మదోత్ వసంత పెద్దోళ్ల వరలక్ష్మి, ఎడ్ల రాము, ఎడ్ల లక్ష్మణ్, మాచర్ల రాజయ్య, కోయ కనకయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొండెరెడ్డి చెర్వు పిట్టల జయరాములు మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు సమ్మెకు మద్దతుగా బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము ప్రకాష్ జిల్లా అధ్యక్షురాలు కొమ్ము సరిత, మహిళ





అధ్యక్షులు శిరీష, వెంకటాపురం అశోక్ సెక్టార్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# పారిశుధ్య వారోత్సవాల ర్యాలీ

**ఆత్మకూర్ఎస్, జూలై 10, ప్రభాతవార్త:**





మండల పరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో పారిశుద్య వారోత్సవాల ర్యాలీ సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుగు మనీషా మాట్లాడుతూ సిజనల్ వ్యాదులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణకు తగిన ఏర్పాట్లు చేస్తామని సీజనల్ వ్యాదుల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ఉపేందర్, ఏఎన్ఎం సల్వాది నిర్మల, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎండి షఫీ, అంగన్వాడి టీచర్స్ సరస్వతి, మంగతాయి, ఆశ వర్కర్ డి. అనిత తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**ఆలేరు, జూలై 10, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపల్ పరిధిలో మూడో వార్డుకు చెందిన కంసాని సుగుణ, బొప్పిడి యాదగిరి అనారోగ్యంతో బాదపడుతున్న విషయం తెలిసిన వెంటనే ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఐలయ్య సహకారంతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శఖిలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్; అంగిడి ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ పట్టణ వైస్ ప్రెసిడెంట్, కాసుల బాస్కర్, కంసాని మహేష్, కృష్ణ, స్వామి, సుధాకర్, నరసింహులు, శంకర్, చింటూ, వెంకటేష్, సాయి, చందు, విజయ్, జాన్, బార్గవ్, శ్రవణ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జూలై 12న బంద్

**రాజాపేట ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంపై చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 12న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బందును విజయవంతం చేయాలని కోరారు. సోమవారం సంఘ నాయకులు బెజాడి కుమార్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందజేయాలని, జతల యూనిఫామ్స్ అందించాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మన ఊరు-మన బడి/ బస్తీ పథకాన్ని అన్ని స్కూల్‌లకు వర్తింపజేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్ తక్షణమే విడుదల చేయాలని, కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలలో ఇష్టా రాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని, ప్రభుత్వం పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని, ప్రతి మారుమూల పల్లెకు ఆర్టీసీ బస్సులు నడపాలని తెలిపారు.

# -యాదగిరిగుట్టలో సొంతగూటికి చేరుకున్న కౌన్సిలర్‌లు

## బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్





*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మభ్య పెట్టి ఏకంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను తప్పుదోవ పట్టించి వారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేర్చిన యాదగిరిగుట్టకు కౌన్సిలర్‌లు ఆదివారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీర్ల ఐలయ్య సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మున్సిపల్ ఐదవ వార్డు కౌన్సిలర్ వాణి భరత్‌గౌడ్, యాదగిరిగుట్ట పట్టణంలోని 100 మందికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ .. వచ్చే ఎన్నికలలో యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాలిటీల కౌన్సిలర్లను మున్సిపల్ చైర్మన్‌లను, ఆలేరు ఎమ్మెల్యేలను అన్ని మండలాల ఎంపీటీసీలను, సర్పంచ్‌లను ఎంపీపీలను, జడ్పీటీసీలను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఆలేరునియోజకవర్గంలో అన్ని మండలాలలో ఇంకా ముఖ్యమైన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ .. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజల ఓట్లతో గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్‌లను మభ్యపెట్టి చైర్మన్ పదవి ఇస్తామని, నిధులు ఇస్తామని చెప్పి ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో నిధులు కోసం మాట్లాడాలని తీసుకుని వెళ్లి కండువా కప్పించడం జరిగిందని, మభ్యపెట్టి పార్టీలో జాయిన్ చేసుకుంటే వారు అక్కడ ఉండలేక తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందని బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరునియోజకవర్గంలో డబ్బులతో మా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కొనాలని చూస్తే నాయకులు, కార్యకర్తలు, మీరు పెట్టే ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో సైనికులై కదులుతారని ఇలాంటి ప్రలోభాలను మానుకోవాలని గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని హెచ్చరించారు. మంత్రి కేటీఆర్ విలువలను దిగజార్చి ఈ బూటకపు చేరికలను మానుకోవాలని బీర్ల ఐలయ్య మండిపడ్డారు. 5వ వార్డు కౌన్సిలర్ వాణిభరత్ మాట్లాడుతూ ..యాదగిరిగుట్టలో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలిచి చైర్మన్ అయ్యే అవకాశం ఉన్న సందర్భంలో ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ అఫీషియా ఓట్లతో ఛీటింగ్ చేసి చైర్మన్ పదవిని గెలుచుకున్నారని వాణి అన్నారు. ఆ తరువాత మున్సిపాలిటీకి నిధులు ఇస్తామని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ కౌన్సిల్‌ని సరిగ్గా నడపడం లేదని, మీరు టీఆర్ఎస్ పార్టీలోకి వస్తే చైర్మన్ పదవి ఇస్తామని చెప్పి కేటీఆర్ వద్దకు తీసుకువెళ్ళి మాట్లాడి మా అనుమతి లేకుండా పార్టీ కండువా కప్పడం జరిగిందన్నారు. ఆ పార్టీలో వెళ్ళినప్పటి నుండి మాకు కనీస మర్యాద లేకుండా చేశారన్నారు. మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని పార్టీలో జాయిన్ అయిన తరువాత అక్కడవాళ్ళు పెట్టే ఇబ్బందులు చూసి ఆత్మహత్య చేసుకోబోయమని అన్నారు. నన్ను గెలిపించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీతోనే జీవితకాలం ఉంటానని వాణి భరత్‌గౌడ్ అన్నారు.

# భావితరానికి విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

## జిల్లా పరిషత్ హై స్కూల్ 1995 -1996 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

భావితరానికి విద్యార్థులు ఆదర్శంగా నిలిచినప్పుడు సమ సమాజం ఎల్లప్పుడు అభివృద్ధి బాటలో నడుస్తుందని 1995 -1996 యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సోమవారం యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995 -1996 సంవత్సరం పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు తమకు విద్యాభోదన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాల, శాలువాతో మెమోంటోలతో సన్మానం చేశారు. ఉపాధ్యాయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ .. తమకు విద్య చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని, వారి యొక్క జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన ప్రద్యులను చేసిన ఉపాధ్యాయులు అనంతరం మిత్రులు బృందం నుండి ఉపాధ్యాయ బృందం నుండి అకాల మరణం చెందిన ఉపాధ్యాయుల, విద్యార్థులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పరిచయ కార్యక్రమాన్ని చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు శాస్త్రి, సుడుగు నరసింహారెడ్డి, భూపాల్‌రెడ్డి, విద్యావతి, కృష్ణశేణి, మోహనాచార్యులు, పాషా, సత్తయ్య, వెంకటాచార్యులు, రవీందర్, బారతమ్మ, ఉపాధ్యాయులతో పాటు 1995 -96 సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బుగ్గ రాములు ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



*మోత్కూరు ప్రభాతవార్త:*

మండలంలోని ముష్టిపట్ల గ్రామంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బుషిపాక బుగ్గ రాములు సంతాప సభ సోమవారం పైళ్ల రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. బుగ్గ రాములు ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, పార్టీ శ్రేణులు, యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి మాట్లాడుతూ.. బుగ్గ రాములు, కడదాక కమ్యూనిస్టుగా ఉండి భూమి, కూలి పోరాటాల్లో పాల్గొని భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని వారి ఆశయ సాధనకై భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు మత్యగిరి, బాలమ్మను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయులు పైళ్ల యాదిరెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## మృతిచెందిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు(ఎం)లో 1990 -1991వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పల్లెర్ల గ్రామానికి చెందిన ఉప్పరబోయిన వెంకటయ్య 10 రోజుల క్రితం మెట్లు దిగుతుండగా కాలు జారి కిందపడి తలకు బలమైన గాయం తగిలి మరణించారు. ఆయనతో పాటు చదువుకున్న 10వ తరగతి మిత్రులు ఆయన మృతికి చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ తమ వంతుగా రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు బీసు చందర్‌గౌడ్, నాగం యాదిరెడ్డి, రంగం సత్యనారాయణగౌడ్, రంగస్వామిగౌడ్, మురారిశెట్టిగౌడ్, జన్నాయికోడె యుగంధర్, కోరె లక్ష్మణ్, యాస వెంకట్‌రెడ్డి, ఎస్.లింగయ్య, రామనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి కృష్ణముదిరాజ్‌ను సన్మానించిన ముదిరాజ్ సంఘం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్యసహకార సంఘం నూతన జిల్లా డైరెక్టర్‌గా ఎన్నికైన వాకిటి కృష్ణ ముదిరాజ్‌ను మాసాయిపేట గ్రామముదిరాజ్ సంఘం తరుపున ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకిటి బాబు, వాకిటి యాదగిరి, దొంతి బాలరాజు, వాకిటి లక్ష్మీనారాయణ, సొప్పరి మధు, సతీష్, యాదగిరి, ముత్యాలు, రవి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఋణమంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన మహేందర్‌రెడ్డి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మంజూరైన ఋణ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్, పాలకవర్గ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరి టికెట్ బీసీలకే కేటాయించాలి

*వలిగొండ ప్రభాతవార్త:*



భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికేట్ బీసీలకే కేటాయించాలని బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని మద్దాపురం ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక తరహాలో తెలంగాణలో కూడా బీసీలకు కేటాయింఆచలని, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ గతంలో లింగం యాదవ్‌కు, జి.బాలయ్యకు ఇవ్వగా స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగింది. ఈ సారి అవకాశం కల్పిస్తే భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కాయమని అన్నారు. అదిస్టానం బీసీలకు కేటాయించాలని కోరారు. అధిష్టాన నిర్ణయానికి కట్టు బడి ఉంటామని, ఎవ్వరికి టికెట్టు కేటాయించిన వారి గెలుపుకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, కసుభ శ్రీనివాసరావ్, వాకిటి అనంతరెడ్డి, పబ్బు శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్, బత్తిని పాండు, పంజాల రమేష్, అప్పిశెట్టి నరేందర్, మునుకుంట్ల అశోక్, ఆరూర్ నర్సింహా, బుగ్గ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## పాలడుగు ప్రభావతి, ఐద్వా జిల్లా కార్యదర్శి

నల్లగొండటౌన్ జూలై 10 ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జెఎసి ఆధ ర్యంలో నల్లగొండ ఎంపిడివో కార్యాలయం ముందు నిర్వహించిన 5వరోజు సమ్మెలో గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ఐద్వా జిల్లా కార ్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల 5వ రోజు సమ్మెలోకార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయితీలలో అత్యధికులు పేదలు, అణగారిన వర్గాలవారేపని చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపైన ప్రభుత్వం చిన్నచూపు చూసు ్దని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల నుండి గ్రామపంచాయితీలో కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేసు ్టంటే ప్రభుత్వాలు కార్మికులతోవెట్టి చాకిరి చేయించుకుంటున్నాయన్నారు. దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా అన్ని రకాల పనులు నిర్వహించరు కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రూ.8,500లు వేతనం తీసుకుంటున్న గ్రామపంచాయితీ కార్మికులు అనేకరకాల పనులు చేయమని చెప్పడం విడ్డూరం అన్నారు. రూ.8500లతో కుటుంబాలు నడవలేవని ప్రభుత్వం ఆలో చించి గ్రామపంచాయితీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు



అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలనా ్నరు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు, ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి బుతం అరుణకుమారి, జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శిపోతెపాక వినోద్‌కుమార్, యూనియన్ మండల, అధ్యక్ష, కార్యదర్శులు కాశీమల్ల రాములు, పోలె సత్యనారాయణ,చింతకింది భద్రయ్య, వడ్డెగాని యాదయ్య, ఈరిగి ఎల్లేష్, బక్కతోళ ్ల రేణుక, పోలె నాగవాణి, దున్న అనిల్‌కుమార్, పొట్టపంగి సైదులు, వాణి, కళావతి, నరేష్, శ్రీకాంత్, శ్రీశైలం, నాగయ్య, లింగమ్మ, జయరాములు, సమీనా, మారేష్, సుధాకర్, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్లను కలిసిన బేడ బుడగ జంగాలు

వలిగొండ ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ బేడ బుడగ జంగాల పోరాట సమితి ఆధ్వర్యంలో నతూనంగా ఏర్పడిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కళ్లెం మత్తు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు పర్వతం గిరి మాట్లాడుతూ.. మా బేడ బుడగ జంగాలు ఆర్థికంగా విద్యా, ఉపాధి పరంగా వెనుకబడినటువంటి మాకు దళిత బంధులో ప్రత్యేక స్థానం కల్పించాలని, అదేవిధంగా జిల్లాలో జిల్లా భవనంకై 1000 చదరపు గజల స్థలాన్ని కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సానుకూలంగా స్పదించి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ముగ్గ మత్స్యగిరి, ఎదురు గట్ల రాములు, మోతే చిన్న జంగయ్య, కళ్లెం రాములు, పర్వతం జన్నయ్య, ఎదురు గట్ల యాదగిరి, మోతె లక్ష్మయ్య, ఊబిది భాస్కర్, అన రాసి చంద్రయ్య, పర్వతం మహేష్, జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి

## బ్లాక్‌డే పాటించిన అంగన్వాడిలు - కలెక్టరేట్ ముందు మహాధర్నా

నల్లగొండటౌన్ జూలై 10 ప్రభాతవార్త

ఐసిడిఎస్ రక్షణ కోసం అంగన్వాడి ఉద్యోగులకు ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కనీస వేతనంరూ.26వేలు, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని సోమవారం అంగన్వాడి ఉద్యోగులు నల్ల చీరెలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో నిరసన వ్యక్తం చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష ్యం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కొద్దిగా పెంచిన రూ.1500లు తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. ఐసిడిఎస్ 40శాతం బడ్జెట్ తగ్గించి సంక్షేమం నిర్లక్ష్యం చే సు ్దని ఆరోపించారు. 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాట్యుటికి అర్హులని తెలియజేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017నుండి అంగన్వాడిలకు టిఏడిఏలుచెల్లించడం లేదని 2018 సంవత్సరం కేం ద్రం పెంచిన వేతనాలు పెంచలేదన్నారు. నల్లగొండ జిల్లాలో ఐసిడిఎస్అధికారులు అంగన్వాడిలను ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అనేక రెట్ల ు పెరిగినప్పటికీ ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంగన్వాడిలు చాలా మంది రిటైర్‌మెంట్ అవుతున్నా వారికి పెన్షన్ రూ.6వేలు చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ.5లక్షలు, ఆయాకు రూ.3లక్షలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌జిల్లా అధ్యక్షురాలు పొడిచెట్టి నాగమణి, ప్రధాన



కార్యదర్శి బొందు పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అంగన్వాడిలు అనర్హ ులని ప్రభుత్వాలు ప్రకటించడం సరైంది కాదన్నారు. అర్హత కలిగిన అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూరగాయల బిల్లులు, గ్యాస్ బిల్లులు చెల్లించకుండా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టారని వారన్నారు. తమ జీతాలనుండి అంగన్వాడి సెంటర్లకు డబ్బులు ఖర్చు పెట్టి ఒట్టి చేతులతో ఇంటికి వెళ్లాల్సి వస్తుందనివారన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్ట ర్ వినయ్ కృష్ణారెడ్డికి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణీలకు వినతిపత్రం అందజేశారు. ఈ మహాధర్నాకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు ఎ.మణెమ్మ, పరిపూర్ణ, సుభాషిని, వి.లక్ష్మి, ఎం.ప్రమీల, సూర్యకళ, స్వరాజ్యం, ప్రశ్నతాంబ, ప్రమీల, చం ద్రమ్మ, గౌరమ్మ, లూర్దుమేరి, అరుణ, ఎల్లమ్మ, సంధ్య, యాదమ్మ, నాగమణి, లలిత, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోటి ప్రపంచాన్ని ఎదుర్కునేలా చదవాలి

## - సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త:

నేటి విద్యార్థులు పోటి ప్రపంచాన్ని ఎదుర్కునేలా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కొలిమికుంట సర్పంచ్ తాళ్లపలి సుజాత శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి తోట కోటేష్ అన్నారు. ఈ మేరకు కొలిమికుంట గ్రామానికి చెందిన తోట కీర్తన, ఎగోలపు ఆశ్విత విద్యార్థులు మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో చదివి ఐఐటి లో ప్రవేశం పొందడంతో గ్రామ పంచాయితి ఆవరణలో వారిని గ్రామ పంచాయితి పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందించారు. నేటి నవీన నాగరికతలో నెలదొక్కుకోవాలంటే విద్యారంగంపై అభిరుచిని, ఆసక్తిని పెంచుకుని ఉన్నత ఫలితాలను సాధించే దిశగా పక్క ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్వీట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, గ్రామ పంచాయితి కార్యదర్శి ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, నాయకులు చొక్కల్ల కనుకయ్య, పోగుల రమేష్, ఏగోలపు రాజు, విఠల్, లక్ష్మణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని మంథని మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పోచమ్మవాడలో జరుగుతున్న మిషన్‌భగీరథ పైపులైన్‌పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కొత్తనీరు వస్తున్న నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశాలు ఉంటాయని వాటి నుండి జాగ్రత్తగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారాన్ని తొలగించుకోవాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛమైన నీటిని తాగాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



# అభివృద్ది పనులను పరిశీలించిన డిపిఒ

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో చెపట్టిన అభివృద్ధి పనులను జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య స్టేట్ లైజన్ ఆఫీసర్ విజయరావు పలువురు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్య పనులలో లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం కావడంతో మురికి కాలువలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులను త్వరగితిన పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, బిఎం రమేష్, వేణు, ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, పంచాయితి కార్యదర్శి ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భరోసా సిఎంఆర్ఎఫ్

## - బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి

*నేరేడుచర్లటౌన్ జూలై 10 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆరోగ్య భరోసా కల్పిస్తుందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్‌వైస్ ఛైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీకి చెందిన పానుగంటి కృష్ణయ్యకు ముఖ్యమం త్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.లక్ష చెకు 2ను అందజేసిన సందర్భంగా మాటా ్లడుతూ గతంలోఎన్నడు లేని విధంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ముని ్సపల్ ఛైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటి ఛైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్



దొండపాటి అప్పిరెడ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి ఛైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బందికి న్యాయం చేయాలి

## -పసుపులేటి మల్లికార్జున్‌రావు

*మేళ్ళచెరువు జూలై 10 ప్రభాతవార్త*

స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం మండలస్థాయి గ్రామపంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె 5వరోజు కొనసాగింది. సమ్మె శిబిరంలో పాల్గొన్న గ్రామపంచాయితీల ఉద్యోగుల జిల్లాసంఘ బాధ్యులు పసుపులేటి మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ గ్రామాలలో ప్రతినిత్యం పురవీధులు, మురికి కాలువలు శుభ్రం చేస్తూ, వీధిలైట్లు, అని బజార్లకు నీటిసరఫరా సక్రమంగా చూస్తూ ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమంలో లక్షలాది మొక్కలు నాటుతూ, శ్రద్ధగా పెంచుతూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం పని చేస్తున్న గ్రామపంచాయితీల పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. గ్రామ పంచాయితీలలో వివిధ స్థాయిలలో పని చేస్తున్న ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని సదుపాయాలు కల్పించాలని, అర్హత కలిగిన వారిని కార్యదర్శులుగా నియామకం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ముఖ్యమంత్రి కెసిఆర్ మేలు చేస్తున్నారని, అదేవిధంగా గ్రామపంచాయితీల ఉద్యోగులకు మేలు చేయాలని కోరుతూ మండల అధి కారులకు, మండలస్థాయి




ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలను అందజేశారు. సమ్మెలో పలువురు ప్రజాప్రతినిదులు,సిపిఎం మండల కమిటి బాధ్యులు, ఓజోపౌండేషన్ సభ్యులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సమ్మె శిబిరంలో వ ట్టెపు సైదులు, అన్నెపంగు వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, జనిగె వెంకటేశ్వర్లు, సాదా వెంకన్న, కీతవరపు సైదులు, చలమల వెంకటేశ్వర్లు, సైదా, మోషయ ్య, వీరయ్య, కాశీనాధం, నాగేశ్వరరావు, కోటయ్య, నాగిరెడ్డి, మ రియమ్మ, భూలక్ష్మి, దేవకర్న, వనిత, రాణి, జ్యోతితోపాటు మండలంలోని అన్ని గ్రామపంచాయితీల ఉదో ్యగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థి ఉన్నత విద్యకు చేయూత

*నేరేడుచర్లరూరల్ జూలై 10 ప్రభాతవార్త*

పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆర్థిక స్తోమత లేక కళాశాల విద్యను అభ ్యసించలేని పేద విద్యార్థిని నేరేడుచర్ల మండలం దిర్శించర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం ఆర్థిక సహాయం అందజేసి కళాశాల విద్యను అభ్యసించడానికి చేయూతనిచ్చారు. దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదవ తరగతి విద్య నభ్యసించిన జొన్నలగడ్డ పూజిత మంచి జిపిఏతో ఉతీ ్తర్ణత సాధించి పేదరికం వల్ల కాలేజీలో చేరలేక తగిన ఆర్థికప్రోత్సా హం లేక ఇబ ్బంది పడుతున్న విషయాన్ని గమనించి విదా ్యర్థినికి ప్రధానోపాధా ్యయులు బట్టు మధు రూ.2వేలు, దిర్శించర్ల గ్రామస్థుడు బుద్ది సైదులు రూ.3వేలను సోమవారం పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ వరాల కిరణ్మయి చేతుల మీదుగా అందించారు. ఈ సందర ్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ కష్టపడి చది వే పేద విద్యార్థులకు దాతల తోడ్పాటు తప్పనిసరి ఉంటుందని, ఈ ప్రోత్సా హాన్ని స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలని కోరారు. పేదరికం చదువుకు ఆటంకం కాకూడదని విద్యార్థులకు చేయూతనందిస్తున్న నేరేడుచర్ల



లయన్స్‌క్లబ్ ద్వారా తగిన సహాయం అందజేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఎంసి సభ్యుడు కుంటిగొర్ల సైదులు, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎన్.కోటిరెడ్డి, బి.శంకర్, బి.వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆసరాగా రామాపురం యువకులు

*నేరేడుచర్లటౌన్ జూలై 10 ప్రభాతవార్త*

స్నేహితుడు అకాల మరణం చెందగా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంలో స్నేహితులు, యువకులు, డ్రైవర్లు బాసటగా నిలిచారు. గతనెల 25న అకాల మరణం చెందిన మెండె నాగరాజు కుటుంబానికి రామాపురం యువకులు, గ్రామస్తులు అండగా ఉండి ఆడబిడ్డల పేరు మీద రూ.1,15,800లను నేరేడుచర్లలోని ఎస్‌బిఐ శాఖలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సోమవారం కుటుంబసభ్యులకు ఒదజేశారు. ఎల్లప్పుడు మా స్నేహితుని కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ ఆర్థిక సహాయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



అలాగే క్షణికావేశంలో ఎవరు ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకొని కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.

## హుజూర్ నగర్




# చేతివృత్తిదారులకు చేయూతనిచ్చేందుకే కెసిఆర్ రూ.లక్ష ఆర్థిక సహాయం

## తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్

*మునగాల జూలై 10 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనిక ఆలోచనలతో బిసీలకు, ఎంబిసిలకు రూ.లక్ష పథకాన్ని ప్రవేశపెట్టి చేతి వృత్తుల వారికి గొప్ప సహాయాన్ని అందిస్తున్నారని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేతివృత్తులకు అవసరమైన సాంకతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఇంజనీరింగ్ కళాశాలలు ముందుకు రావాలన్నారు. తెలంగాణ రాష్ట్రం పునర్ నిర్మాణంలో భాగంగా సకల వృత్తులను ఆధునీకరించుకొని పునర్ నిర్మించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే గౌడ కులస్థులకు చెట్టుపై నుండి పడి ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5లక్షలు వెంటనే ఇస్తున్నారన్నారు. చేనేత కార్మికులకు తెలంగాణ రాష్ట్రం అవతరణ తర్వాత సంపూర్ణ సహకారం అందించి ఆ వృత్తిని ఆదరించారన్నారు. యాదవ వృత్తిలో కొనసాగుతున్నవారికి గొర్రెలు, మేకలను అందించి వారికి అండగా నిలిచారన్నారు. ముదిరాజులకు చెరువుల్లో చేపలు ఉచితంగా పంపిణీ చేయడంతో పల్లెకారుల జీవితాల్లో మార్పు వచ్చిందనా ్నరు. కెసిఆర్ ధృక్పధానికి సాంకేతిక రంగాలు, ఇంజనీరింగ్ కళాశాలలు తోడ్పాటునందించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మునగాల పిఏసిఎస్ ఛైర్మన్ కందిబండ సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ నాయకులు ఉప్పల యుగంధర్‌రెడ్డి, కెఆర్ఆర్ కాలేజీ పూర్వ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, సామాజిక కార్యకర్త చిల్లంచర్ల ప్రభాకర్, దేవినేని వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం చట్టం వేయాలి

*మోటకొండూర్, ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి రెగ్యులర్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్ల సీపీఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన మోటకొండూర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె 5వ రోజు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతన చట్టం చేయాలని వారు ప్రభుత్వం ముందు పెట్టినవంటి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ కొల్లూరు ఆంజనేయులు, ఆలేటి బాలరాజు, జివిల్కపల్లి గణేష్, బీరకాయల మధు, జేఏసీ కార్మికులు గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి, వేముల విట్టల్, బొట్ల గణేష్, కాసగళ్ళ రవి, ఇంద్రాల రామచంద్రు, మారబోయిన అశోక్, గంగాపురం శంకర్, గంధమల్ల భాగ్య, మామిడి కవిత, బొట్ల అరుణ, కొల్లూరి పద్మ, రాములు, యాదయ్య, లక్ష్మీనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*నాగారం 10 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన చిత్తతూరి వెంకన్న వృత్తిలో భాగంగా ఆదివారం గ్రామ శివారులో తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంకన్న భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వృత్తిరీత్యా ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేసియా అందజేసి ఆదుకోవాలని కోరారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థికసాయం చేశారు. అనంతరం గ్రామంలో నరాల సోమనర్సయ్య దశదినకర్మలో పాల్గొని పూలమాల వేసి రూ.10 వేల ఆర్థికసాయం చేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డేపల్లి



రవి, ఆకుల బుచ్చిబాబు, ఇటికాల చిరంజీవి, రమేష్, ఎంపిటిసి మంజుల, వీరన్న, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, బిక్కి శ్రీనివాస్, శ్రీను, సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మైసమ్మ ఆలయంలో ఘనంగా పూర్ణాహుతి హోమం

*చౌటుప్పల్, జూలై 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో జాతీయ రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో 18వ వార్షిక బోనాల మహోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం గణపతిపూజ, సామూహిక కుంకుమార్చన, పూర్ణాహుతి హోమం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో ఆలయ ఇంచార్జీ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్‌బాబు, ఆలయ కమిటీ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సర్పంచు యాదగిరి, ఎంపిటిసి చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, ఉప సర్పంచు మల్కాజిగిరి కృష్ణ, బాబు, అత్తాపురం ప్రతాప్‌రెడ్డి, ముదిగొండ శంకరయ్య, సుంకరి రమేష్, కొక్కు నవీన్, పిల్లి ఎర్రయ్య, బండారు పొన్నయ్య, కొయ్యడ శ్రీధర్‌గౌడ్, ఈడ్దుల మహేందర్, పెరుమాళ్ల రాజీవ్, చిట్టంపల్లి చంద్రశేఖర్, బొర్ర జంగారెడ్డి, చింతపట్ల



మైసమ్మ, అన్నదానం చేసిన దాతలు కొమిరిశెట్టి విజయ్‌కుమార్, శిరీష, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

# సర్వేల్-దిల్‌సుఖ్‌నగర్ ఆర్టీసి బస్సు సర్వీసు ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 10 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో హయత్‌నగర్ డిపో మేనేజర్ గుజ్జ నైట్ హాల్ట్ బస్సును ఏర్పాటు చేసినట్లు సర్వేల్ సర్పంచు కట్టెల భిక్షపతి అన్నారు. సర్వేల్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వరకు ఏర్పాటు చేసిన ఆర్టీసి బస్సు సర్వీసును ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి బస్సు సర్వీసు సేవలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బస్సును ఏర్పాటు చేసిన డిపో మేనేజర్ శంకరయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి న్రరి పావని నర్సింహా, ఆలయ చైర్మన్ జగన్‌రెడ్డి, భాస్కర నర్సింహా, కట్టెల మల్లేశం, కట్టెల సత్తయ్య, ఎల్లంకి యాదయ్య, నందగిరి జగత్‌కుమార్, చిలుకరాజు బుగ్గయ్య, గుండె మల్లేశం, బూస శ్రీను, భాస్కర ఈశ్వర్, కట్కూరి నరిసంహా, చర్ల మహేష్, ఎల్లంకి శంకర్, శ్రీరామోజు జంగయ్య, తదితరులున్నారు.

# కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 10 ప్రభాతవార్త*



రాష్ట్ర జెఎసి పిలుపే మేరకు గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 5వ రోజుకు చేరాయి. దీక్షలకు సిఐఇఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలువేరు అంజయ్య, కురుమిద్దె శ్రీనివాస్, సర్పంచులు ముత్యాల అంజయ్య, కురుమిద్దె కలమ్మ, ముత్యాల అంజయ్య, చంద్రకాంత్, పోలగోని జంగయ్య, మెరుగు యాదయ్య, లోడ యాదయ్య, భాస్కర ఈశ్వర్, ముత్తమ్మ, సుపీల, వీరస్వామి, నాగేష్, విజయ, వెంకటేశం, లక్ష్మమ్మ, యాదమ్మ, సౌజన్య, రమేష్, స్వామి, కిషన్, సురేష్, రఘు, శాంతమ్మ, సుజాత తదితరులున్నారు.

# సిఐగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మ మురారికి ఘన సన్మానం

*తుంగతుర్తి 10 ప్రభాతవార్త*



తుంగతుర్తి సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మ మురారిని సోమవారం మండల బిఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర్లు, యాదగిరిగౌడ్, వెంకటనారాయణగౌడ్, సాయిలు, భిక్షం, పరమేష్, మనోజ్, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య కుటుంబానికి పరామర్శ

*నాగారం 10 ప్రభాతవార్త*

నాగాంరం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈదుల మల్లయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాషపంగు భాస్కర్ మృతుని కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ ప్రేమలత వెంకటరెడ్డి, విజయ్, బుక్కరాజు తిరుపతి, ఉప సర్పంచ్ వడ్డే మహేష్, యాదగిరి, శ్రీను, ఈదుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గం రమేష్‌చంద్ర, విజయ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పైళ్ల మర్యాద పూర్వకంగా కలిసిన పాశం సంజయ్‌బాబు

*చౌటుప్పల్, జూలై 10 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన పాశం సంజయ్‌బాబు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా ఎన్నికైన సంజయ్‌బాబును ఎమ్మెల్యే సన్మానించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, కార్మికుల సంక్షేమానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు కుశం గుల గణేష్, మాటూరి కుమార్, శంకర్, బోయిన ఝాన్సీ, సోమన బోయిన సతీష్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ ఎంపిపి శ్రీరాముల నాగరాజు, మాజీ జెడ్పీటిసి మొగిళ్ల శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు పెంట నర్సింహా, కొలుపుల హరినాథ్, ఎల్లా వెంకటేశం, సాధు విజయ్, పాశం రవితేజ తదితరులున్నారు.

# హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 10 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలోని హరిజనవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సర్పంచు మైలా యాదవరెడ్డి తరగతి గది గ్రంథాలయాలన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు నందికొండ శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు దేవేందర్ తదితరులున్నారు.

# ఏఎన్ఎం, ఆశావర్కర్లకు చీరల పంపిణీ

*పెద్దవూర, జూలై 10 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో సోమవారం ఆశావర్కర్లకు, ఏఎన్ఎంలకు ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ఆయా గ్రామాలలో వర్షాకాలంలో వచ్చేటటు వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఆశావర్కర్లు తమతమ గ్రామాలల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని సంబందిత మందులను పంపిణీ చేయాలన్నారు. ఏఎన్ఎంలు తమకు ఇచ్చిన గ్రామాలల్లో ప్రతిరోజు సందర్శించి ఎప్పటికప్పుడు అక్కడ ఉన్న పరిస్థితులను సంబందిత అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్, సుందర్‌రెడ్డి, శ్రీనివాస్, స్లీవమ్మ, మెరిస్తేల్ల, డి.శ్రీనివాస్, ఏఎన్ఎంలు, రేణుక, లక్ష్మి, సావిత్రమ్మ , ఆర్.శ్రీను, లూసి, ఆశావర్కర్లు జయమ్మ, కృష్ణవేణి, సుగుణ, సరిత, సత్యమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యం : అడిషనల్ ఎస్పి కె.ఆర్కే. ప్రసాద్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా అడిషనల్ ఎస్పి కె.ఆర్.కె.ప్రసాదవ్‌రావు అన్నారు. నల్లగొండలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది అర్జిదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులను న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారునికి నమ్మకం, భరోసా కలిగించాలన్నారు. ఎవరైన చట్టవ్యతిరేక చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.


## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బు గుప్తా



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. నల్లగొండలోని కలెక్టర్ సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 85 ఫిర్యాదులను ఆమె స్వీకరించి అనంతరం మాట్లాడారు.ఎంతో దూరం నుండి వ్యవయప్రయాసాలతో సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి ధరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. ధరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్‌డివో కాళిందిని తదితరులు ఉన్నారు.

## ఇవియం, వివిపాట్స్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ యస్. వెంకట్‌రావు



**సూర్యాపేట, జులై 10, ప్రభాతవార్త:** జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో బాగంగా ముందుగా ఇవియం, వివిపాట్స్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావుతో కలిసి కలెక్టర్ పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో బాగంగా ప్రజలకు ఇవియం, వివిపాట్స్ లపై వాహనాల ద్వారా పోలింగ్ బూతుల వారిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీసీఈఓ సురేష్, పిడి కిరణ్‌కుమార్, సీపీఓజి వెంకటేశ్వర్లు, డిపిఓ యాదయ్య, డీడబ్ల్యుఓ జ్యోతి పద్మ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మాదవరెడ్డి, ఏడిఏ రామారావు నాయక్, వివిధ శాఖల అధికారులు, ఆర్జీదారులు తదితరుల్బు పాల్గొన్నారు.

# బిసిలలో రాజకీయ చైతన్యం రావాలి

బిసిలకు మూడు అసెంబ్లీ స్తానాలు కేటాయించాలి

సోనియా గాంధీతోనే సామాజిక న్యాయం సాధ్యం

బిసి ఐక్య వేదిక సదస్సులో హనుమంతరావు, మధుయాష్కి గౌడ్




**ప్రభాతవార్త, సూర్యాపేట :** బిసిలలో రాజకీయ చైతన్యం రావాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో మూడు అసె ంబ్లీ స్థానాలు బిసిలకు కేటాయించాలని సామాజిక న్యాయం సోనియా గాంధీతోనే సాధ్యపడుతుందని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్య సభ్యులు వి. హనుమంతరావు, పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కీగౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన బిసిల ఐక్య వేదిక సమావేశంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు రాహుల్ గాందీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారన్నారు. రాష్ట్రంలో బిసిల ఆలోచనా విధానాన్ని తెలుసుకుని వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులు ఓట్లు వేస్తేనే గెలిచే పరిస్థితి తెలంగాణలో ఉందని రాష్ట్రంలో అధికారం కోల్పోవడానికి కారణాలను కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా బిసిలను గుర్తించి జనాభా ప్రకారం బిసిలకు సీట్లు కేటాయించేందుకు సిద్దంగా ఉందన్నారు. రాష్ట్రంలో 54 శాతం బిసిలు ఉంటే కేవలం బిసిలను సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపిటిసి స్థానాలకే పరిమితం చేస్తున్నారన్నారు. బిసిలకు అవకాశం ఇస్తే సత్తా చాటుతారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, వికలాంగుల ఫించన్, బ్యాంకుల జాతీయాకరణ, ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చింది కాంగ్రెస్ అన్నారు. ఏ పార్టీ అయినా బిసి ఓట్లు వేస్తేనే గెలుస్తుందన్నారు. బిజెపికి జరగబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా తెలంగాణలో అధికారం అప్పగించేందుకు ప్రజలు సిద్దం కావాలన్నారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారినప్పుడే కెసిఆర్‌ను ప్రజలు నమ్మని పరిస్థితి ఏర్పడిందన్నారు. అర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌లు నేటికీ అందలేదన్నారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తే సిబిఐ దాడులు చేయిస్తారన్నారు. కేంద్రంలో, రా ష్ట్రంలో ప్రభుత్వాల పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని, బిసిలంతా ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిపిసిసి ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, లక్ష్మణ్‌యాదవ్, పిసిసి కార్యదర్శులు బీర్ల ఐలయ్య, పున్నా కైలాష్, రాపోలు జయప్రకాష్, కృష్ణయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు, సిరాజ్‌ఖాన్, సైదులు, రవికుమార్, ఓబిసి నాయకులు, జడ్పీటీసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



## హరితహారం పనులను త్వరితగతినపూర్తి చేయాలి

**నార్కట్‌పల్లి, జులై 10 ప్రభాతవార్త**

హరితహారం పనులను త్వరితగతిన పూర్తి చేసి అన్ని గ్రామాలలో మాస్ ప్లాంటేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి మండలంలో ఆయన ఆకస్మిక పర్యటన సందర్భంగా హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పర్యవేక్షించి మాట్లాడారు.యల్లారెడ్డిగూడెం గ్రామంలోని సంపద వనాలు, ప్లాంటేషన్ సైట్‌ను సందర్శించి మొత్తం ప్లాంటేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.అంచనాల ప్రకారం టాస్కులవారీగా ప్లాంటింగ్ చేసి మొక్కలను సంరక్షించాలని ఆదేశించారు.అనంతరం మండలంలోని దాసరిగూడెం ప్లాంటేషన్ సైట్‌ను సందర్శించి అవెన్యూ ప్లాంటేషన్‌కు మల్టీ లేయర్ ప్లాంటేషన్ చేయాలని సూచించారు.చౌడంపల్లి పంప్ హౌస్‌వద్ద జరుగుతున్న ప్లాంటేషన్ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో అడిషనల్ పిడి డిఆర్డిఏ శైలజ, అసిస్టెంట్ పిడి ఉపేందర్ రెడ్డి, ఎంపిడిఓ యాదగిరి గౌడ్, ఇంచార్జ్ ఎపిఓ రాంబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు మరియు ఇరిగేషన్ ఈఈ, డిప్యుటీ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీపై జాప్యం ఎందుకు ..?

–మరమ్మత్తులు మీరు చేపడతారా మేము చేపట్టాలా ..?

–ఎమ్మెల్యేకు కుంభం సూటి ప్రశ్న



**భువనగిరి ప్రభాతవార్త:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయి ఆరు నెలలు గడుస్తున్నా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాట్టించుకోకుండా కాలయాపన చేస్తు షో రాజకీయాలు చేస్తున్నారని డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన సింగన్నగూడెంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మానం నాసిరకంగా ఉన్నాయని, ఎటువంటి వసతులు లేవన్నారు. పేద ప్రజలు, ఇండ్లు లేని నిరుపేదలంటే ఈ ప్రభుత్వానికి ఇంత అలుసా అని ప్రశ్నించారు. డ్రా ద్వారా ఇండ్లు వచ్చిన లబ్ధిదారులకు ఇండ్ల పొజిషన్ ఇవ్వకపోవడంతో ఆ ఇండ్లన్నీ నిరుపయోగంగా ఉండి కిటికీలు దర్వాజాలు ఓడిపోతున్నాయి అన్నారు. నెల రోజుల లోపు లబ్ధిదారులకు ఇండ్ల మరమ్మత్తులు డ్రైనేజి, డోర్స్, ఎలక్ట్రికళన, ప్లాంబర్స్, కిటికీలు, వాటర్ సదుపాయం కల్పించి ఇవ్వాలని కుంభం డిమాండ్ చేశారు. ఇవ్వని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిక్షాటన చేసి మరమ్మత్తులు చేయిస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక లబ్ధిదారులందరికీ ఇండ్ల పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మండల అధ్యక్షులు జంగయ్య, బ్లాక్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ యాదవ్, డి.రాములు, కౌన్సిలర్ కృష్ణ యాదవ్, కోళ్ల గంగాధర్, బిసుకుంట్ల సత్యనారాయణ, కుక్క దుగ్గ సోమయ్య, పిట్టల బాలరాజ్, గుర్రాల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఆబేద్ అలి, ఎండి నసీర్, కోట పెద్ద స్వామి తదితరులు పాల్గొన్నారు.

